# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 10

శనివారం, మార్చి 2, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## ‘క్రిష్’ ముందస్తు బెయిలు పిటిషన్‌పై వివరణివ్వండి



**హైదరాబాద్:** మాదకద్రవ్యాల కేసులో గచ్చిబౌలి పోలీసులు నమోదు చేసిన కేసులో సినీ దర్శకుడు క్రిష్ ముందస్తు బెయిలు పిటిషన్‌పై వివరణ ఇవ్వాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. రాడిసన్ హోటల్‌లో డ్రగ్స్ వినియోగించారన్న ఆరోపణపై నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిలు మంజూరు చేయాలంటూ క్రిష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ జి.రాధారాణి విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ఎలాంటి ఆధారాలు లేకుండా కేసు నమోదు చేశారన్నారు. ఈ కేసులో మొదటి నిందితుడైన జి.వివేకానంద ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా పిటిషనర్‌ను పదో నిందితుడిగా పేర్కొంటూ కేసు నమోదు చేశారన్నారు. దర్యాప్తునకు అవసరమైనపుడు పిటిషనర్ హాజరవుతారని, కోర్టు విధించే షరతులకు లోబడి ఉంటారని పేర్కొన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి పోలీసులను వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 4కు వాయిదా వేశారు.





# పగ మాపై అయితే రైతులపై ఎందుకు?

## కాళేశ్వరంపై కుట్ర.. ప్రాజెక్టును విధ్వంసం చేసేందుకు కాంగ్రెస్ సర్కారు కపట నాటకం: హరీశ్

- కాంగ్రెస్ కుట్రలను ఎండగట్టడానికే ‘చలో మేడిగడ్డ’ చేపట్టాం: కేటీఆర్
- అన్నారం వద్ద ‘కాళేశ్వరం’పై కడియం శ్రీహరి పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- కాంగ్రెస్ కుట్రలు ఎండగడతాం
- మేడిగడ్డ మరమ్మతుల్లో జాప్యం ఉద్దేశపూర్వకమే
- తెలంగాణను మళ్లీ ఎడారి చేయాలని చూస్తున్నారా?
- మీ గోబెల్స్ ప్రచారాన్ని తిప్పికొట్టేందుకే యాత్ర
- పంటలెండుతుంటే రాజకీయాలెందుకు?
- కడెం రెండుసార్లు కొట్టుకుపోయింది గుర్తులేదా?

**వరంగల్/ హైదరాబాద్/ దామెర/ జనగామ:** రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభు త్వం మేడిగడ్డలో తలెత్తిన లోపాన్ని సాకుగా చూపించి మొత్తం కాళేశ్వరాన్ని విధ్వంసం చేసే కుట్రకు పాల్పడుతోందనే అనుమానాలు కలుగుతున్నా యని బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని అసెంబ్లీ సాక్షిగా రేవంత్ చేసిన ప్రకటన, గతంలో రేవంత్ బాంబులు పెట్టి ప్రగతిభవన్ పడగొడతానన్న మాటలు తమ అనుమానాన్ని బలపరుస్తున్నా యని చెప్పారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ట పన్నాగాన్ని బయటపెట్టేందుకే బీఆర్ఎస్ పార్టీ మేడిగడ్డ వద్దకు రావాల్సి వచ్చిందని పేర్కొన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు నేతృత్వంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, నేతలతో కూడిన రెండు వందల మంది బృందం మిగతా మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలను సందర్శిం చింది. ‘చలో మేడిగడ్డ’పేరిట జరిగిన ఈ కార్యక్రమంలో.. మాజీ మంత్రి కడియం శ్రీహరి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వగా.. కేటీఆర్, హరీశ్‌రావు తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా హరీశ్ ప్రసంగం ఆయన మాటల్లోనే.. “తెలంగాణ రైతుల విషాదగాథలు తెలిసిన కేసీఆర్.. వృథాగా సముద్రంలో కలిసే గోదావరి జలాలను బీళ్లకు మళ్లించేందుకు కాళేశ్వరానికి శ్రీకారం చుట్టారు. కాళేశ్వరం ద్వారా 98వేల ఎకరాలకు మాత్రమే నీళ్లు అందుతున్నాయని సీఎం రేవంత్ అసెంబ్లీ వేదికగా చెప్పారు. కానీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ రోజుకో సంఖ్య చెప్తున్నారు. రేవంత్ సాంగత్యంతో ఉత్తమ్ కూడా స్థాయి దిగజారి మాట్లాడుతున్నారు.

> “మీ పగ ప్రతీకారాలు మామీదేగా.. మరి రైతులనెందుకు ఇబ్బందిపెడతారు. దయచేసి వారిని వదిలేయండి. రాష్ట్రంపై పగబట్టకండి.. మీ కోపాన్ని మాపై తీర్చుకోండి.. ఇబ్బందేమీ లేదు” అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్‌కు హితవు పలికారు. ఇప్పటికైనా రాజకీయం బంద్‌చేసి రైతులకు నీళ్లివ్వాలని కోరారు.

### ఉద్యమ ప్రయోజనాలను కాలరాసే కుట్ర

తెలంగాణ ఉద్యమ ఫలితం కాళేశ్వరం ప్రాజెక్టు. ఉద్యమ ప్రయోజనాలను కాలరాసే కుట్రలను ప్రభుత్వం మానుకో వాలి. రేవంత్.. మీరు తెలంగాణ ఉద్యమ ప్రయోజనాలకు విరుద్ధంగా పనిచేశారు. ఇప్పుడు సీఎంగానైనా తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలి. చరిత్రలో ద్రోహిగా మిగిలిపో కండి. మేడిగడ్డ బ్యారేజీని ధ్వంసం చేయకండి. కావాలంటే ఎన్ని కేసులైనా పెట్టుకోండి. మమ్మల్ని ఎంతైనా హింసించండి. కానీ ప్రాజెక్టును, రైతులను కాపాడండి. ఇది బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్య సమస్యనో.. ఎన్నికలు, ఓట్ల సమస్యనో కాదు. ఇది లక్షలాది తెలంగాణ రైతుల కుటుంబాల జీవితాలతో ముడిపడి ఉన్న సమస్య. మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్ల స్థాయిలో ఉన్న సమస్యను రాజకీయ ప్రయోజనాల కోసం ఆలస్యం చేసి మిగతా పిల్లర్లకు విస్తరించేలా చేయకండి. అలాంటిదేమన్నా జరిగి మేడిగడ్డకు మరింత నష్టం వాటిల్లితే.. దానికి పూర్తి బాధ్యత రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ సర్కారుదే.

### వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నం..

కాంగ్రెస్ నాయకులు ఇంకా ప్రతిపక్షంలోనే ఉన్నట్టు వ్యవహరిస్తున్నారు. ప్రతిపక్షాలు సమస్యలను లేవనెత్తితే పరిష్కారం చూపకుండా.. పోటీసభలు, పర్యటనలతో దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించ వద్దంటూ బీఆర్ఎస్ నల్లగొండ సభ పెడితే.. కాంగ్రెస్ నాయకులు మేడిగడ్డకు వెళ్లి హడావుడి చేశారు. కుంగిన రెండు, మూడు పిల్లర్లను భూతద్దంలో చూపి కాళేశ్వరం పట్ల అపోహలు కల్పించే ప్రయత్నం చేశారు. నేడు కాళేశ్వ రాన్ని కాపాడుకునేందుకు బీఆర్ఎస్ - మిగతా 2వ పేజీలో

### ఉద్రిక్తంగా.. ఉద్విగ్నంగా..

బీఆర్ఎస్ చేపట్టిన ‘చలో మేడిగడ్డ’పర్యటన ఆద్యంతం ఉద్విగ్నంగా, ఉద్రిక్తంగా సాగింది. ప్రత్యేక బస్సుల్లో బయల్దేరిన నేతలకు పర్యటన పొడవునా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. మధ్యలో కాన్వాయ్‌లో చేరుతూ ముందుకు సాగారు. హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం దేవన్నపేట సమీపంలో బీఆర్ఎస్ కాన్వాయ్‌ను కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకునే ప్రయత్నం చేశాయి. పోలీసులు వారిని నిలువరించారు. తర్వాత ఇదే జిల్లా దామెర మండలంలో ఆగిన కేటీఆర్.. స్థానిక బీఆర్ఎస్ కార్యకర్తలను పరామర్శించారు.

# హైదరాబాద్ గ్రేటర్ సిటీ కార్పొరేషన్

**ఏడు కార్పొరేషన్లు, 30 మున్సిపాలిటీల విలీనానికి కసరత్తు**

**సమాన జనాభా ఉండేలా డివిజన్ల పునర్విభజన**

**అధ్యయనం చేయాలని మున్సిపల్ శాఖకు సీఎం రేవంత్ ఆదేశం**



**హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను.. హైదరాబాద్ గ్రేటర్ సిటీ కార్పొరేషన్‌గా ఆవిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వ్యూహరచన చేస్తోంది. రాష్ట్ర రాజధాని శివారున ఉన్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను ఒకే వ్యవస్థగా విలీనం చేసేందుకు అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్‌ఎండీఏ) పరిధిలో ఉన్న 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 30 మున్సిపాలిటీలను హైదరాబాద్ కార్పొరేషన్‌లో విలీనంపై కసరత్తు చేయాలని సీఎం అధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా ఆదేశించారు. ఏకరూపంలో అభివృద్ధి చేసేందుకు విలీనం ఉపయుక్తంగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ - మిగతా 2వ పేజీలో

# త్వరలో రైతు, విద్యా కమిషన్లు

కౌలు రైతుల రక్షణపై అఖిలపక్ష సమావేశం

పౌర సమాజం ప్రతినిధులతో సీఎం 2లో

# విజిలెన్స్ నివేదిక ప్రకారం క్రిమినల్ కేసులు

- ఎన్డీఎస్ఏ నివేదిక.. మేడిగడ్డ మరమ్మతు చేసి నీళ్లు ఇస్తాం
- భారాస పాపాల్లో భాజపాకూ పాత్ర: మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్:** కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై విజిలెన్స్ నివేదిక మేరకు బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. విజిలెన్స్ నేడో రేపో మరో నివేదిక ఇవ్వనుందని అనంతరం న్యాయ సలహా తీసుకుని చర్యలు చేపడతామన్నారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో మీడియాతో ఆయన ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ‘తుమ్మిడిహెట్టి వద్ద 165 టీఎంసీల నీళ్లు ఉన్నాయని సీడబ్ల్యూసీ చెప్పిందని కేంద్ర జలశక్తిశాఖ సలహాదారు వెదిరె శ్రీరామ్ గురువారం కుండబద్దలు కొట్టారు. ఈ ప్రాజెక్టుతో కాంగ్రెస్‌కు పేరొస్తుందని, కమీషన్లు మిగలవని కేసీఆర్ కుట్ర చేసి ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చారు. నీళ్ల కోసం కాదు. పైసల కోసం కాళేశ్వరం కట్టారు. చంద్రశేఖర్ - 2వ పేజీలో



# బీజేపీలో చేరిన బీబీ పాటిల్

**కండువా కప్పి ఆహ్వానించిన ఛుగ్, లక్ష్మణ్**

**న్యూఢిల్లీ:** బీఆర్ఎస్‌కు చెందిన జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ బీజేపీలో చేరారు. శుక్రవారం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్ ఛుగ్, పార్లమెంటరీ బోర్డు సభ్యుడు కె.లక్ష్మణ్, సీనియర్ నేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి, కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌లు పాటిల్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కాగా, జహీరాబాద్ లోక్‌సభ టికెట్‌పై పాటిల్‌కు నడ్డా హామీ ఇచ్చినట్లు తెలిసింది. బీజేపీలో చేరడానికి - 2లో



# కరెంటు జీరో బిల్లుల ప్రారంభం

- స్వయంగా రీడింగ్ తీసి బిల్లు ఇచ్చిన ఉపముఖ్యమంత్రి భట్టి, మంత్రులు
- 200 యూనిట్లలోపు వాడేవారు 39.90 లక్షలని అంచనా

**హైదరాబాద్:** గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు కరెంటు వాడే వినియోగదారులకు జీరో బిల్లుల జారీ ప్రారంభమైంది. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ఉప ముఖ్యమంత్రి, విద్యుత్‌శాఖ మంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు ప్రజల ఇళ్లకు వెళ్లి స్వయంగా మీటరు రీడింగ్ తీసి జీరో బిల్లుల జారీ కార్యక్రమాన్ని వేడుకలా ప్రారంభించారు. బిల్లు అందుకున్న ప్రజలతో మాట్లాడి ఈ పథకంపై వారి స్పందనను తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా - 2లో



# నిమిషం నిబంధన సడలింపు

**ఇంటర్‌బోర్డు కీలక నిర్ణయం**

**హైదరాబాద్:** ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో.. తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. పరీక్షకు ఐదు నిమిషాలు ఆలస్యమైనా విద్యార్థుల్ని పరీక్షకు అనుమతించాలని నిర్ణయించింది. ఈ మేరకు.. నిర్దిష్ట కారణాల వల్ల విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఆలస్యంగా చేరుకుంటే ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్‌ను అనుమతించాలని ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారులు ఆయా జిల్లాల అధికారులకు, సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్‌లకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా - 2లో

# నేటి నుంచే ‘ధరణి’ స్పెషల్ డ్రైవ్!

- పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి సర్కారు శ్రీకారం
- మార్చి 9వ తేదీ వరకు కొనసాగనున్న స్పెషల్ డ్రైవ్..
- ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక బృందాలు
- మాడ్యూల్ లేదా గ్రామాల వారీగా దరఖాస్తుల పరిశీలన
- రికార్డుల పరిశీలన అనంతరం తహసీల్దార్ స్థాయిలోనే నివేదిక

**హైదరాబాద్:** ‘ధరణి’పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న లక్షలాది దరఖాస్తుల పరిష్కార ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. శుక్రవారం (మార్చి 1) నుంచి ఈనెల 9వ తేదీ వరకు ఈ దరఖాస్తుల పరిష్కారం కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. పెండింగ్‌లో ఉన్న సుమారు 2.45 లక్షల దరఖాస్తులను పరిష్కరించాలని నిర్ణయించింది. ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహణ కోసం భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) నవీన్‌మిట్టల్ - మిగతా 2వ పేజీలో

## బీజేపీలో చేరిన బీబీ పాటిల్

(మొదటి పేజీ తరువాయి)

ముందే బీబీ పాటిల్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. జహీరాబాద్ ఎంపీగా అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ.. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌కు తన రాజీనామా లేఖను పంపారు. ఈ సందర్భంగా పాటిల్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో తన నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, అయితే మరింత అభివృద్ధిని కాంక్షిస్తూ తాను బీజేపీలో చేరానని తెలిపారు. బీఆర్ఎస్ మునుగుతున్న నావ అని, త్వరలో ఆ పార్టీకి చెందిన మరికొందరు నేతలు బీజేపీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని కె.లక్ష్మణ్ తెలిపారు. బీఆర్ఎస్ బాప్, బేటా, బిటియా (తండ్రి, కుమారుడు, కూతురు) పార్టీగా మారిందని తరుణ్ ఛుగ్ ఎద్దేవా చేశారు.

## కరెంటు జీరో బిల్లుల ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ఫిబ్రవరి నెలలో 200 యూనిట్లలోపు కరెంటు వాడిన వినియోగదారులు 39.90 లక్షల వరకూ ఉండొచ్చని విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)ల అంచనా. ప్రజాపాలనలో మొత్తం 81 లక్షలకు పైగా కుటుంబాల వారు తమకు గృహజ్యోతి కింద ఉచిత కరెంట్ కావాలని దరఖాస్తులిచ్చారు. వాటిని వడపోసిన అధికారులు తొలిదశలో 39.90 లక్షల మంది అర్హులని తేల్చారు. రేషన్‌కార్డు, ఆధార్ వివరాలు సేకరించి వినియోగదారుల నమోదు ఇంకా కొనసాగుతున్నందున వచ్చేనెల అర్హుల సంఖ్య మరింత పెరుగుతుందని అంచనా. 200 యూనిట్లలోపు వాడినా... రేషన్‌కార్డు లేదని బిల్లులు జారీ అవుతున్నవారికి కూడా వివరాలు సమర్పించేందుకు అవకాశమిచ్చినందున వెంటనే వారి నుంచి సొమ్ము వసూలుకు బలవంతపు చర్యలకు దిగవద్దని ప్రభుత్వం ఆదేశించినట్లు డిస్కం అధికారులు చెప్పారు. వారు తమ రేషన్‌కార్డు, ఆధార్‌కార్డుల నకళ్లతో సమీపంలోని విద్యుత్ రెవెన్యూ కార్యాలయం లేదా మండల పరిషత్ లేదా మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. వాటిని పరిశీలించి అర్హులైనవారిని జాబితాలో చేరుస్తారని తెలిపారు.

**ముదిగొండలో భట్టి...:** తాను ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గంలోని ముదిగొండలో జీరో బిల్లుల జారీ కార్యక్రమాన్ని భట్టి విక్రమార్క ఒక ఇంట్లో మీటరు రీడింగ్‌ను నమోదు చేసి ప్రారంభించారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ, గంగారాం మండలంలో మంత్రి సీతక్క బిల్లులు పంపిణీ చేశారు. వరంగల్ నగరంలోని భరత్‌నగర్‌లో మంత్రి కొండా సురేఖ జీరో బిల్లులను వినియోగదారులకు అందజేశారు. నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా గ్యారంటీ హామీలను అమలుచేస్తున్నామని మంత్రులు చెప్పారు.

## నేటి నుంచే 'ధరణి' స్పెషల్ డ్రైవ్!

(మొదటి పేజీ తరువాయి)

గురువారం మార్గదర్శకాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్లు వ్యక్తిగతంగా చొరవ చూపి ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు.రాష్ట్రంలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో 'ధరణి'దరఖాస్తుల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి. ఇందుకోసం జిల్లా కలెక్టర్లు తహసీల్ కార్యాలయ స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి. తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల నేతృత్వంలో ఏర్పాటయ్యే ఈ టీమ్‌లలో తహసీల్ కార్యాలయాల్లో అందుబాటులో ఉన్న రెవెన్యూ సిబ్బందితోపాటు పారాలీగల్ వలంటీర్లు, కమ్యూనిటీ సర్వేయర్లు, వ్యవసాయ విస్తరణాధికారులు, పంచాయతీ కార్యదర్శులను నియమించాలి. వారికి దీనికి అవసరమైన శిక్షణను కూడా ఇప్పించాలి.

## రాజకీయ భిక్ష పెట్టిన జిల్లాకే అన్యాయం

### కేసీఆర్ ఒక్క ఎకరాకు నీరివ్వలేదు: వంశీచంద్‌రెడ్డి విమర్శ

**దేవరకద్ర/జడ్చర్ల/కొందుర్గు:** పాలమూరు-రంగారెడ్డి పథకాన్ని ఎండబెట్టారని, మేడిగడ్డను బొందపెట్టారని ఏఐసీసీ నేత వంశీచంద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన చలో పాలమూరు-రంగారెడ్డి రిజర్వాయర్ల సందర్శన చేపట్టారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి భూత్పూర్ మండలం కర్వెన, జడ్చర్ల మండలం ఉద్ధండాపూర్ రిజర్వాయర్లను సందర్శించారు. రంగారెడ్డి జిల్లా జిల్లేడ్ చౌదరిగూడ మండలం లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణ స్థలాన్ని కూడా ఈ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వంశీచంద్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు వాస్తవ రూపం ప్రజలకు తెలియాలని ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. 2015లో శిలాఫలకం వేసిన పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును కుర్చీ వేసుకుని కూర్చొని మూడేళ్లలో పూర్తి చేస్తానని గొప్పలు చెప్పిన కేసీఆర్.. రెండుసార్లు అధికారంలోకి వచ్చి నా ఒక్క ఎకరాకు నీరివ్వలేదని వంశీచంద్‌రెడ్డి విమర్శించారు. పాల మూరు జిల్లా ఎడారిగా మారుతున్నా పట్టించుకోలేదని, 2009లో ఎంపీగా గెలిపించి రాజకీయంగా భిక్ష పెట్టిన జిల్లాకే తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు ప్రజలను మోసం చేయడానికి ఒక పంపును నామమాత్రంగా ప్రారంభించి పూర్తి చేశామని గొప్పలు చెప్పారని విమర్శించారు. కర్వెన రిజర్వాయర్ ఇప్పటికీ అసంపూర్తి పనులతో అస్తవ్యస్తంగా ఉందన్నారు. ప్రపంచంలోనే ఎనిమిదో వింతగా అభివర్ణించిన కాళేశ్వరంను బొంద పెట్టారన్నారు. కమీషన్ల కక్కుర్తితో మేడిగడ్డ పగుళ్లతో కుంగిపోవడానికి కారణం అయ్యారని ఆరోపించారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులకు పిచ్చి పట్టిందని.. ఎర్రగడ్డకు వెళ్లాల్సిన నాయకులు, మేడిగడ్డకు వెళ్లారని ఎద్దేవా చేశారు. బృందంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల ఎమ్మెల్యేలు తదితరులున్నారు.

## నల్లగొండ ఎమ్మెల్యేగా పోటీ చెయ్..

### కేటీఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సవాల్

**హైదరాబాద్:** సిరిసిల్ల ఎమ్మెల్యే పదవికి కేటీ ఆర్ రాజీనామా చేసి నల్లగొండ స్థానం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సవాల్ విసిరారు. తాను సైతం నల్ల గొండ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి సిరిసిల్ల నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని ప్రకటించారు. నల్లగొండలో కేటీఆర్ ఓటమి ఖాయమని, ఇక కారు షెడ్డు మూసుకోక తప్పదన్నారు. కేటీఆర్ ఓడిపోతే బీఆర్ఎస్ పార్టీని మూసివేస్తాం అని కేసీఆర్ ప్రకట న చేస్తారా? అని సవాల్ విసిరారు. తాను సిరిసి ల్లలో ఓడిపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటాన ని స్పష్టం చేశారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి శుక్రవారం సచివాల యంలో మీడియాతో మంత్రి కోమటిరెడ్డి మాట్లా డారు. కేటీఆర్‌కు క్యారెక్టర్ లేదని కానీ రూ. లక్షల కోట్లు ఉన్నాయని, తనకు క్యారెక్టర్ ఉందని కానీ డబ్బులు లేవన్నారు. కేటీఆర్ సిరిసిల్లలో రూ.200 కోట్లు ఖర్చు చేసి 30 వేల ఓట్లతో గెలిచాడని, తానై తే అలా గెలిస్తే రాజీనామా చేసేవాడినన్నారు.

**మాకు ప్రత్యర్థి బీజేపీనే...**

లోక్‌సభ ఎన్నికల్లో మాకు ప్రత్యర్థి బీఆర్ఎస్ కాదని, బీజేపీనే అని మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పోటీలో లేదని, బీజేపీకి రెండు, మూడు సీట్లు వస్తాయో లేదో తెలియదన్నారు. బీజేపీ ఎంపీ డి.అర్వింద్‌ను ప్రజలు ఎప్పు డో మరిచిపోయారని కోమటిరెడ్డి చెప్పారు. రాజకీ యాల వల్ల ఆస్తులు పోగొట్టుకున్నామని, తనతో పాటు ఉత్తమ్ ఆస్తులు తగ్గాయన్నారు. తన పేరు మీద ఆస్తులుంటే అర్వింద్‌కు ఇచ్చేస్తానని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో నల్లగొండ, భువనగిరిలలో ఎక్కడి నుంచైనా పోటీ చేయాలని రాహుల్ గాంధీకి ప్రతిపాదించామని తెలిపారు.

# పగ మాపై అయితే రైతులపై ఎందుకు?

(మొదటి పేజీ తరువాయి)

'చలో మేడిగడ్డ'కు పిలుపునిస్తే.. ప్రజలు, మీడియా దృష్టి మళ్లించేందుకు పాల మూరు-రంగారెడ్డి పర్యటనకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవాలను వక్రీకరించడంలో నిమగ్నమైంది.

**ఇప్పటికైనా పనులు చేపట్టాలి..**

2022లో వచ్చిన భారీ వరదలతో కన్నెపల్లి, అన్నారం పంపుహౌజులు మునిగితే.. యుద్ధప్రాతిపాదికన ఏజెన్సీ ఖర్చులతో మరమ్మతులు చేయించి పునరుద్ధరించాం. ఆ విషయాన్ని ఈ ప్రభుత్వానికి గుర్తు చేయడానికే ఇక్కడిదాకా వచ్చాం. అన్నారం బ్యారేజీకి ఎలాంటి ఢోకా లేదు. చిన్న సమస్యలుంటే వచ్చే రెండు నెలల్లో పూర్తి చేయొచ్చు. దానిలోకి 34 స్ట్రీమ్‌లతోపాటు మానేరు నీళ్లు కూడా వస్తాయి. మేడిగడ్డ పునరుద్ధరణ పనులు చేస్తూనే.. అన్నారం నుంచి కాళేశ్వరం ఆయకట్టుకు నీళ్లు అందించవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఈ పనులు చేయాలని డిమాండ్ చేస్తున్నాం"అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**మేడిగడ్డ ఒక కాంపోనెట్ మాత్రమే..: కడియం శ్రీహరి**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన బ్యారేజీలు, పంపుసెట్లు, రిజర్వాయర్లలో (కాంపోనెట్ల)లో మేడిగడ్డ ఒకటి మాత్రమేనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పవర్ పాయింట్ ప్రజెంటేషన్లో వివరించారు. "మొత్తం 15 రిజర్వాయర్లు, 21 పంపుహౌస్‌లు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1,531 కిలోమీటర్ల కాలువలు.. 141 టీఎంసీల నిల్వ సామర్థ్యం.. 240 టీఎంసీల వినియోగం.. వీటన్నింటి సమగ్ర స్వరూపమే కాళేశ్వరం ప్రాజెక్టు. రాష్ట్రంలో ఎప్పుడూ ఏ ప్రాజెక్టు కూడా ప్రతిపాదిత అంచనాలతో పూర్తి కాలేదు. నాగార్జునసాగర్ 30 ఏళ్లు, ఎస్సారెస్పీ స్టేజ్ -1, స్టేజ్-2లు 40 ఏళ్లు దాటితే గానీ పూర్తి కాలేదు. వాటి అంచనా వ్యయం 10-20రెట్లు పెరిగింది. ఇప్పటివరకు కాళేశ్వరం నీటితో నేరుగా 98,570 ఎకరాలు, ప్రాజెక్టు కాల్వల ద్వారా నింపిన మైనర్ ఇరిగేషన్ వ్యవస్థల ద్వారా 39,146 ఎకరాలు కొత్త ఆయకట్టు సమకూరింది. ఎస్సారెస్పీ స్టేజ్ 1, 2, నిజాంసాగర్ల నీటితో నింపిన 2,143 ట్యాంకుల ద్వారా 1,67,050 ఎకరాలు కొత్త ఆయకట్టు వచ్చింది. 3,04,766 ఎకరాల కొత్త ఆయకట్టు, 17,08,230 ఎకరాల స్థిరీకరణ కలిపి మొత్తం 20,33,572 ఎకరాలకు కాళేశ్వరం నీళ్లు అందుతాయి. తుమ్మిడిహట్టి బ్యారేజీ కడితే చాప్రాల్ వైల్డ్ లైఫ్ ప్రాజెక్టు పరిధి ముంపునకు గురికావడం, మహారాష్ట్రలో 3,786 ఎకరాల భూమి ముంపు ఉండంపై ఆ రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం తెలపడంతో మేడిగడ్డకు మార్చాల్సి వచ్చింది.."అని వివరించారు. "జై తెలంగాణ అంటే పోలీసులతో దాడులు చేయిస్తారా? ఇది దారుణం బాధ్యులైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలి.."అని కేటీఆర్ డిమాండ్ చేశారు. అనంతరం బీఆర్ఎస్ నేతలు భూపాలపల్లిలోని కార్యాలయంలో మధ్యాహ్న భోజనం చేసి.. మేడారం బ్యారేజీ వద్దకు చేరుకున్నారు. మేడిగడ్డ బ్యారేజీ సందర్శన కోసం కొందరినే అనుమతించడంతో.. బీఆర్ఎస్ నాయకులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. కాగా.. మేడిగడ్డ పర్యటనకు వెళ్తున్న బీఆర్ఎస్ బృందం కాన్వాయ్‌లోని ఓ బస్సు టైరు జనగామ పరిధి నెల్లుట్ల-యశ్వంతాపూర్ మధ్య ప్రయాణిస్తున్న సమయంలో పేలింది. డ్రైవర్ అప్రమత్తమై బస్సును నిలిపేయడం ఎలాంటి ప్రమాదం జరగలేదు.

**కాంగ్రెస్ కుట్రలు ఎండగట్టడానికే 'చలో మేడిగడ్డ' ప్రభుత్వ బాధ్యత మరిచి ప్రాజెక్టులపై రాజకీయాలు చేస్తోంది: కేటీఆర్**

పదేళ్లలో పచ్చబడ్డ తెలంగాణను మళ్లీ ఎడారిగా మార్చేలా కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎండగట్టేందుకే 'చలో మేడిగడ్డ' కార్యక్రమం చేపట్టామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు స్పష్టం చేశారు. శుక్రవారం పర్యటనకు బయలుదేరే ముందు తెలంగాణభవన్‌లో, తర్వాత అన్నారం బ్యారేజీ వద్ద ఆయన మాట్లాడారు. "కాళేశ్వరంపై అసలు నిజాలను ప్రజలకు చెప్పే క్రమంలో ఈరోజు పర్యటన మొదటి అడుగు మాత్రమే. రాబోయే రోజుల్లో ప్రాజెక్టులోని ఇతర ప్రాజెక్టులు, రిజర్వాయర్లు సొరంగాలు, కాలువల వద్ద పర్యటిస్తాం. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరంలో భాగమైన ఒక మేడిగడ్డ బ్యారేజీలోని మూడు పిల్లర్లలో వచ్చిన సమస్యను పట్టుకొని లక్ష కోట్ల రూపాయలు వృథా అన్న తీరుగా కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గ ప్రచారం చేస్తోంది. బ్యారేజీకి మరమ్మతు చేసి సాగునీరు ఇవ్వాలనే బాధ్యతను మరచి రాజకీయాలు చేస్తోంది. రాబోయే రోజుల్లో రైతన్నల పంటలు ఎండకుండా ఉండాలంటే కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లే దిక్కు.."అని కేటీఆర్ స్పష్టం చేశారు.

**ప్రాజెక్టులు కూలిపోవాలనే కుతంత్రం**

ప్రజాధనంతో కట్టిన ప్రాజెక్టులను పరిరక్షించడానికి బదులు అవి కూలిపోవాలని కాంగ్రెస్ కుతంత్రాలు పన్నుతోందని కేటీఆర్ ఆరోపించారు. "పంజాబ్‌నే తలదన్నే స్థాయికి ఎదిగిన తెలంగాణ రైతుకు వెన్నుపోటు పొడుస్తున్న కాంగ్రెస్ నీచ సంస్కృతికి సమాధి కట్టాల్సిన సమయం ఆసన్నమైంది. మరమ్మతులు కూడా చేతకాని గుంపుమేస్త్రిని నమ్ముకుంటే తెలంగాణ రైతు నిండా మునుగుడే. దుష్ట రాజకీయాల కోసం తెలంగాణ రైతాంగాన్ని బలిచేస్తే భరించబోం. మేడిగడ్డకు మరణశాసనం రాయాలని చూస్తే తెలంగాణ గడ్డపై కాంగ్రెస్‌కు నూకలు చెల్లడం ఖాయం"అని కేటీఆర్ హెచ్చరించారు. కాగా.. ప్రాజెక్టుల్లో సాంకేతిక లోపాలు తలెత్తితే సరిదిద్దుకోవాలే తప్ప రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టొద్దని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## త్వరలో రైతు, విద్యా కమిషన్లు

**హైదరాబాద్:** త్వరలోనే రాష్ట్రంలో రైతు, విద్యా కమిషన్లను ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మన విద్యా విధానం ఎలా ఉండాలో విద్యా కమిషన్ నిర్ణయిస్తుందన్నారు. రైతులు, కౌలు రైతుల సాధక బాధకాలు, వాళ్ల సంక్షేమం, వ్యవసాయ రంగంలో సంస్కరణలకు సంబంధించి రైతు కమిషన్ తగిన సలహాలు, సూచనలు అందిస్తుందన్నారు. శుక్రవారం సచివాలయంలో వివిధ సామాజిక సంస్థలు, పౌర సమాజ ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఎమ్మెల్సీ మహేశ్‌గౌడ్, కోదండరాం, హరగోపాల్, విశ్వేశ్వర్‌రావు, రియాజ్, పురుషోత్తం, యోగేంద్రయాదవ్, రమ మెల్కోటే, గాదె ఇన్నయ్య, కిరణ్ విస్సా, కవిత గురుకంటి, ఆయేషా రుబీనా, నవీన్, రవి కన్నెకంటి తదితరులు ఉన్నారు.

**సంక్షేమ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నాం:** ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. "అధికారంలోకి వచ్చిన రోజు నుంచే ప్రభుత్వం ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టింది. ఇందిరా పార్కు వద్ద ధర్నా చౌక్‌ను తెరిపించాం. ప్రజలు తమ సమస్యలు చెప్పుకొనేందుకు ప్రజాభవన్‌ను అందుబాటులోకి తెచ్చాం. ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందుకే ప్రజాపాలన కార్యక్రమంలో సంక్షేమ పథకాలకు దరఖాస్తులను స్వీకరించాం. రాష్ట్ర ఆర్థిక, విద్యుత్, సాగునీటి రంగ పరిస్థితులపై పూర్తి వివరాలతో అసెంబ్లీలో శ్వేతపత్రాలు విడుదల చేశాం. మహిళలు, నిరుపేద కుటుంబాలకు లబ్ధి చేకూర్చేలా.. ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేశాం. రైతులు, నిరుద్యోగులకు మేలు చేసేందుకు మరిన్ని చర్యలు చేపడతాం.

**రైతు భరోసా ఎవరికి ఇవ్వాలి?:** కౌలు రైతుల రక్షణకు సంబంధించి అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తాం. అందరి సూచనలు, సలహాలు తీసుకుంటాం. వాటి ఆధారంగా కౌలు రైతుల రక్షణకు చట్టం తీసుకురావాలని ఆలోచిస్తున్నాం. రైతు భరోసా అనేది రైతులకు పెట్టుబడి సాయంగా అందించేది. అలాంటి రైతు భరోసా ఎవరికి ఇవ్వాలనే దానిపై విస్తృత చర్చ జరగాలి. నిస్సహాయులకు, నిజమైన అర్హులకు అవసరమైతే చెప్పిన దానికంటే ఎక్కువ సాయం చేయాలనేది ప్రభుత్వ ఆలోచన. రాష్ట్రంలో పంట మార్పిడి పథకాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరముంది. అన్ని పంటలు విస్తరించేలా రైతులు సరికొత్త విధానాలను అనుసరించాలి.

**సమీకృత విద్యాలయాలు:** రాష్ట్రంలో పాఠశాలలు, విద్యాలయాలను మెరుగు పరిచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలను వేర్వేరు చోట్ల కాకుండా, దాదాపు 25 ఎకరాల్లో ఒకేచోట సమీకృత ప్రాంగణాల్లో ఏర్పాటు చేస్తాం. పైలట్ ప్రాజెక్టుగా ముందు కొడంగల్‌లో ఇంటిగ్రేటెడ్ క్యాంపస్ నెలకొల్పుతాం. దశల వారీగా అన్ని నియోజకవర్గాలకు విస్తరిస్తాం. దీంతో కుల, మత వివక్ష తొలగిపోతుంది. విద్యార్థుల్లో ప్రతిభతో పాటు పోటీతత్వం పెరుగుతుంది. గురుకులాల నిర్వహణ, పర్యవేక్షణ, అజమాయిషీ మరింత సమర్థంగా జరుగుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు మా ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తోంది. గత ప్రభుత్వంలో ఉన్న చిక్కుముడులు తొలగించి, భర్తీ చేశాం. గ్రూప్ 1, మెగా డీఎస్సీ నోటిఫికేషన్లు విడుదలయ్యాయి. యూపీఎస్సీ తరహాలో నియామకాలు చేపడతాం" అని స్పష్టం చేశారు.

## హైదరాబాద్ గ్రేటర్ సిటీ కార్పొరేషన్

(మొదటి పేజీ తరువాయి)

(జీహెచ్ఎంసీ)లో 150 డివిజన్లు ఉన్నాయి. జనాభా కోటికిపైగా ఉంది. ఏడు కార్పొరేషన్లు, 30 మున్సిపాలిటీల్లో సుమారు 60 లక్షల వరకు జనాభా ఉంటుందని అంచనా. విలీనం చేస్తే జనాభా 1.80 కోట్ల నుంచి 2 కోట్లకు చేరుకునే అవకాశం ఉంటుందని అంచనా. విలీన ప్రాంతాలన్నింటినీ గ్రేటర్ సిటీ కార్పొరేషన్‌గా ఒకటిగా ఏర్పాటు చేయాలా? లేక తూర్పు, పశ్చిమ, ఉత్తర, దక్షిణం వేర్వేరుగా నాలుగు సిటీ కార్పొరేషన్లుగా విభజించాలా? అన్న అంశాన్ని అధ్యయనం చేయాలని రేవంత్ అధికారులను ఆదేశించారు. ప్రాంతీయ రింగు రోడ్డు వరకు హెచ్ఎండీఏ పరిధిని విస్తరించాలని సీఎం ఇటీవల నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రకటించిన విషయం తెలిసిందే.

**ఏడాది తర్వాతే ప్రత్యేకాధికారులు!:** విలీనం ప్రక్రియలో భాగస్వామ్యమయ్యే గ్రేటర్ హైదరాబాద్ శివారు మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం ముగిసిన తరవాత ప్రత్యేక అధికారులను నియమించే అంశంపై సీఎం ఇప్పటికే అధికారులతో సమాలోచనలు చేశారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు బోడుప్పల్, పీర్జాదిగూడ, జవహర్‌నగర్, బండ్లగూడ జాగీర్, నిజాంపేట, బడంగ్‌పేట, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లు ఉన్నాయి. వాటితో పాటు 30 మున్సిపాలిటీలు హెచ్ఎండీఏ పరిధిలో ఉన్నాయి. వాటి పాలకవర్గాల పదవీకాలం మరో ఏడాది ఉంది. ఆ తర్వాతే ప్రత్యేక అధికారులను నియమించాలని నిర్ణయించారు.

**ఏకరూప అభివృద్ధి:** ప్రస్తుతం కొన్ని డివిజన్లలో లక్ష మందికిపైగా జనాభా ఉంటే, మరికొన్ని కార్పొరేషన్లలోని డివిజన్లలో 30 వేల మంది మాత్రమే ఉన్నారు. నిధుల కేటాయింపులో సమతౌల్యం లోపించిందన్న అభిప్రాయం ఉంది. మౌలిక వసతుల కల్పనకు నిధులు, గ్రాంట్లను ఒకే తీరుగా కేటాయిస్తే ఆయా ప్రాంతాల అభివృద్ధి ఏకరూపంలో సాగడానికి అవకాశం ఉంటుందని అధికారుల అంచనా. నగర విస్తరణకు అనుగుణంగా శివారు ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు తదితరాల కోసం భారీగా నిధులు వెచ్చించాలని వారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. నూతనంగా ఏర్పాటు చేసే కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లను జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేయాలని.. దీనిపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. దేశ రాజధాని దిల్లీలో రెండేళ్ల కిందట అక్కడి మూడు మున్సిపల్ కార్పొరేషన్లను ప్రభుత్వం ఒకే కార్పొరేషన్‌గా విలీనం చేసింది. ఇందుకు అనుసరించిన విధానాలను రేవంత్ మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## హైదరాబాద్‌లో హైఅలర్ట్ ప్రకటన

**హైదరాబాద్:** బెంగళూరు పేలుళ్ల నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు అప్రమత్తం అయ్యారు. శుక్రవారం సాయంత్రం నగరంలో హైఅలెర్ట్ ప్రకటించారు. స్పెషల్ బ్రాంచ్ పోలీసులను అప్రమత్తం చేశామని.. కీలక ప్రాంతాల్లో తనిఖీలు జరుపుతున్నట్లు నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. బెంగళూరు కేఫ్ పేలుడు కారణాల గురించి ఆరా తీస్తున్నామని చెప్పారాయన. జూబ్లీ బస్టాండ్, ఎంజీబీఎస్తో పాటు పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. రద్దీ ప్రాంతాలతో పాటు మాల్స్‌లో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. కొన్ని చోట్ల బారికేడ్లను ఏర్పాటు చేసి.. అనుమానాస్పద వెహికిల్స్‌ను పోలీసులు తనిఖీ చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. శుక్రవారం మధ్యాహ్నం బెంగళూరులోని కుండలహళ్లిలోని ఫేమస్ రామేశ్వరం కేఫ్ వద్ద టిఫిన్ బాక్స్ బాంబ్‌తో ఆగంతకులు బ్లాస్ట్ జరిపారు. ఈ ఘటనలో తొమ్మిది మందికి గాయాలయ్యాయి. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్వయంగా ప్రకటించారు. ఐఈడీతో దాడి జరిపారని.. పేలుడు ఘటన సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యిందని చెప్పారాయన. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని ప్రకటించారాయన.

## విజిలెన్స్ నివేదిక ప్రకారం క్రిమినల్ కేసులు

(మొదటి పేజీ తరువాయి)

అయ్యర్‌తో కేంద్రం కమిటీ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నాం. శనివారం దిల్లీకి వెళ్లి కమిటీ, నిపుణులను కలుస్తాను. త్వరగా అధ్యయనం చేసి ఎలా ముందుకు వెళ్లాలనేది సూచించాలని కోరుతాం. ఆ కమిటీ నెల రోజుల్లో ఒక నివేదిక ఇస్తుంది. నాలుగు నెలల్లోనే పూర్తి నివేదిక అందిస్తుంది. నివేదిక రాగానే మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీరు ఇస్తాం. భారాస నాయకులు వాళ్లే విధ్వంసం చేసి ఎదురు ప్రశ్నిస్తున్నారు. మేడిగడ్డను బొందలగడ్డ అన్నవాళ్లు నేడు ఎందుకు వెళ్లారో. కనీసం అక్కడికి వెళ్లైనా ప్రజలకు క్షమాపణ చెప్పాలి. భారాస నాయకులు వెళ్లే బస్సు టైర్ పేలింది. ఇప్పటికే కారు షెడ్‌కు పోయింది. జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ) కన్నా కేటీఆర్ నిపుణుడేమీ కాదు. కాఫర్ డ్యాం కట్టి నీళ్లను మళ్లించొచ్చు అని పనికిమాలిన ఉచిత సలహాలు ఇస్తున్నారు. గతేడాది అక్టోబరు 21న పిల్లర్లు కుంగితే డిసెంబరు 7 వరకు భారాస ప్రభుత్వమే ఉంది. అన్ని రోజులు మాట్లాడని నాటి సీఎం కేసీఆర్ ఆ తరువాత నల్గొండ వెళ్లి అనుచిత వ్యాఖ్యలు చేశారు. అన్నారం, సుందిళ్లలోనూ నీటిని నింపొద్దని ఎన్డీఎస్ఏ సూచించింది. డిజైన్లు, జీఐఎస్ సర్వే తదితర లోపాలు పెద్ద ఎత్తున ఉన్నాయి. నాటి ప్రభుత్వం ఒక్క నివేదిక కూడా రూపొందించలేదు. ఎన్డీఎస్ఏ అడిగినా ఇవ్వలేదు. మా ప్రభుత్వాన్ని అడిగినా నివేదికలేవీ లేవని స్పష్టంగా చెప్పాం. బ్యారేజీ పూర్తయిందని ఒకటి కన్నా ఎక్కువ నివేదికలను గత ప్రభుత్వంలో ఇచ్చారు' అని తెలిపారు.

**పదే పదే అబద్ధాలు..:** మేడిగడ్డ నిర్మాణంలో బ్లాకుల వారీగా నివేదికలు రూపొందించలేదని మంత్రి పేర్కొన్నారు. 'చాలా నివేదికలు లేవు. వానాకాలం ముందు, తరువాత ప్రవాహ నివేదికలు లేవు. నివేదికలు రూపొందించే విధానంలో ఏదో మతలబు ఉందని విజిలెన్స్ అభిప్రాయపడింది. నిర్మాణంలోకక్కుర్తి, అసమర్థత, నిర్లక్ష్యం ఉన్నాయి. కాళేశ్వరం కింద ఐదేళ్లలో 120 టీఎంసీలు ఎత్తిపోసి స్థిరీకరణకు నీళ్లు ఇచ్చామని పదే పదే అబద్ధాలు చెబుతున్నారు. భారాస, భాజపాల మధ్య అలయ్ బలయ్ లేకపోతే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నుంచి రూ.లక్ష కోట్ల రుణాలు ఎలా అందాయి. భారాస పాపాల్లో కేంద్రంలోని భాజపా ప్రభుత్వం పాత్ర కూడా ఉంది. విద్యుత్ ఖర్చు యూనిట్‌కు రూ.6 అయితే రూ.3గా చూపడం, వరి దిగుబడిని మూడింతలుగా చూపి రుణాలు తీసుకొచ్చారు. నిర్మాణ సంస్థ కాకుండా ఉప గుత్తేదారులు ఉన్నట్లు మాకు తెలిసినా దస్త్రాలపరంగా ఎక్కడా కనిపించలేదు. ఎల్అండ్‌టీ సంస్థకు రూ.400 కోట్ల బిల్లులు నిలిపివేశాం. కేంద్ర బలగాలు తొలగిస్తే సాగర్ నిర్వహణ పూర్తి స్థాయిలో చేపడుతాం. మ్యానిఫెస్టోలో చెప్పినట్లు తుమ్మిడిహెట్టి నిర్మిస్తాం.' అని మంత్రి తెలిపారు.

## నిమిషం నిబంధన సడలింపు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించే ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షలకు విద్యార్థులు ఉదయం 8:45 గంటలకు తమ పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం 9 గంటల తర్వాత ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్ కు అనుమతి చేస్తామన్నారు. ఇప్పటివరకు పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించకుండా వస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ నిబంధన కారణంగా విద్యార్థులు నష్టపోతున్నారనే విమర్శలు ఎక్కువగా వినవస్తున్నాయి. మరోవైపు ఆదిలాబాద్ జిల్లాలో ఓ ఇంటర్ విద్యార్థి ఈ నిబంధన కారణంగా పరీక్షకు అధికారులు అనుమతించకపోవడంతో.. తండ్రికి సూసైడ్ లేఖ రాసి బలవన్మరణానికి పాల్పడడం తీవ్ర విషాదాన్ని నింపింది.




# బెంగుళూరు బాంబు పేలుళ్లతో నగరంలో అప్రమత్తమైన పోలీసులు

**ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి బృందంతో వాహనాలు తనిఖీలు**

కంటోన్మెంట్, మార్చ్ 1 (వాయిస్ టుడే ప్రతినిధి) బెంగళూరులోని ఒక కేఫ్ లో శుక్రవారం జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో నగరంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు బోయిన్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంఎం ఆర్ గార్డెన్ వద్ద బోయిన్పల్లి ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి, ఆధ్వర్యంలో ఎస్సైలు నాగేంద్రబాబు, శివశంకర్, రాజు, సిబ్బందితో కలిసి తనిఖీలు చేశారు అనుమానిత కార్లు ద్విచక్ర వాహనాలను నిలిపి క్షుణ్ణంగా పరిశీలించారు ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని అనుమానిత వ్యక్తులు వాహనాలు కదలికలపై నిగా పెట్టాలని ఆయన సూచించారు ఎలాంటి అనుమానిత వ్యక్తులు వస్తువులు కనిపించిన పోలీసులకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు

# ఎస్టీయూ సీనియర్ నాయకులు ఆకుబత్తిని వెంకట్రాజం మృతి

**-ఎస్టీయూ జిల్లా శాఖ సంతాపం..**

సైదాపూర్:మార్చి01(వాయిస్ టుడే) మండలంలోని ఏక్లాస్ పూర్ గ్రామానికి ప్రభుత్వ ఉపాధ్యాయుడు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఎస్ టి యు నాయకులుగా, హిందీ ఉపాధ్యాయులుగా ఉపాధ్యాయవర్గానికి, విద్యా రంగానికి విశేష సేవలందించిన ఆకుబత్తిని వెంకట్రాజం అనారోగ్యం కారణంగా బుధవారం మరణించారు. ఆయన మృతి పట్ల ఎస్టీయూ జిల్లా, రాష్ట్ర నాయకులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి వారి మృతి పట్ల గురువారం సంతాపం ప్రకటించారు. భీమదేవరపల్లి సమితి బాధ్యులుగా , జిల్లా కార్యవర్గ సభ్యులుగా, రాష్ట్ర బాధ్యులుగా మూడు దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయుల సంక్షేమం కొరకు వారి హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేశారని ఎస్టీయూ నాయకులు పేర్కొన్నారు..




# వర్గీకరణ సాధనే మాదిగ అమరులకు నిజమైన నివాళి

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ..!**

వాయిస్ టుడే న్యూస్, మార్చి 01 మేడిపల్లి : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్దత సాధించి మాదిగ అమరులకు నిజమైన నివాళులు అర్పిస్తామని ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ అన్నారు. మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మేడిపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బండారి సాయి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పంగ ప్రణయ్ అమరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "జాతి అస్థిత్వం కోసం,ఆత్మగౌరవం కోసం, హక్కుల కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన వీరులు ఎల్లపుడూ మాదిగ ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరగడం ద్వారా తప్ప మాదిగలకు సామాజిక ఆర్థిక రాజకీయ అభివృద్ధి చెందడానికి మరో మార్గం లేదు కనుక రాజీలేకుండ పోరాటం చేస్తున్నామని అన్నారు. అయితే గత పాలకులు చేసిన మోసం ,నిర్లక్ష్యం ,ద్రోహం వల్లనే మాదిగ బిడ్డలు యుద్ధంలో నేలకొరిగారని అన్నారు. అమరవీరుల త్యాగాలు, వేలాది మంది కార్యకర్తల శ్రమ,లక్షలాది ప్రజలు పెట్టుకున్న నమ్మకం వల్ల ఎస్సీ వర్గీకరణ పోరాటం ప్రసుతం అంతిమ దశకు చేరుకుందని అన్నారు. సుప్రీం కోర్టులో జరిగిన విచారణ అలాగే ఎస్సీ వర్గీకరణ కోసం ప్రధానమంత్రి ప్రత్యేక చొరవ చూపిన నేపథ్యంలో విజయ పిలుపు కోసమే మాదిగలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణను సాధించి మాదిగ అమరవీరులకు ఘన నివాళులు తెలుపుతామని అన్నారు. మాదిగ అమరుల ఆశయ సాధన కోసం జాతి యావత్తు పునరంకితమై ముందుకు సాగాలని అన్నారు. వీరులకు ఏనాడు మరణం ఉండదని, చరిత్రలో చిరస్మణీయులుగా చిరకాల కీర్తించబడుతారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించేంత వరకు ఉద్యమం ముందుకు సాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అద్వకేట్ పరైపాటి యుగేందర్, క్యాసగాళ్ళ కరుణాకర్, బోడుప్పల్ కార్పొరేషన్ అధ్యక్షుడు మైసగాళ్ళ శివ, రాజు, పీర్జాదిగూడ కార్పొరేషన్ నాయకులు దప్పు లింగస్వామి, నరేష్ ,హరికృష్ణ , హరీష్ ,శ్రీకాంత్ పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను ఆకస్మికతనికి చేసిన కలెక్టర్

**వార్షిక పరీక్షలలో పొరపాట్లు లేకుండా నిర్వహించాలి.**

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శశాంక.**

రంగారెడ్డి జిల్లా/ఇబ్రహీంపట్నం: మార్చ్1(వాయిస్ టుడే) ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం 28-2-2024న ప్రారంభం అవగా, శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేందర్ నగర్ లోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శశాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలోని ఆయా గదులలో తిరుగుతూ, పరీక్ష నిర్వహణ తీరును నిశితంగా గమనించారు. కలెక్టర్ పరీక్ష గదులను పరిశీలించి, పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులు ఇబ్బంది పడకుండా తగిన మౌలిక సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థుల హాజరు గురించి కలెక్టర్ ఆరా తీశారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్ కు కలెక్టర్ సూచించారు. క్షుణ్ణంగా తనిఖీలు చేసిన మీదట విద్యార్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీసు సిబ్బంది విధుల్లో ఉండేలా చూసుకోవాలన్నారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా మెడిసిన్ అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, తు.చ తప్పకుండా నిబంధనలు అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అన్నారు.



# ఫుట్ బాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన శ్రీ గణేష్

కంటోన్మెంట్, మార్చ్ 1 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం లోని తిరుమలగిరి ఫుట్ బాల్ మైదానంలో యూనిటీ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్డినల్ కప్ ఫుట్ బాల్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ బిజెపి నాయకుడు శ్రీ గణేష్ హాజరై ఫుట్ బాల్ ఆడే క్రీడాకారులతో కరాచలనం చేసుకొని వారిని అభినందించారు అనంతరం పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ క్రీడలు ఆడడం వలన ప్రతిమనిషికి శారీరక మానసిక ఉల్లాసానికి ఎంతగానో తోడు పడతాయని వారన్నారు ఈ సందర్భంగా క్రీడలు నిర్వహించిన నిర్వాహకులు రైమన్, మైఖేల్ లూయాస్, నరేష్ ,కార్తీక్ లను,శ్రీ గణేష్ అభినందించారు అనంతరం క్రీడల నిర్వాహకులు శ్రీ గణేష్ ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ ఓ టి పోలీసుల తనికీలో గంజాయి యువకుల అరెస్ట్

**అందిన సమాచారం మేరకు పోలీసుల దాడి**



కూకట్పల్లి : మార్చి 1(వాయిస్ టుడే) సైబరాబాద్ ఎస్ ఓ టి పోలీసులు నిర్వహించిన తనిఖీలలో కే పి హెచ్ బీ, సూరారం, పోలీస్ స్టేషన్ పరిధిలో గాజులరామారం కైసర్ నగర్ లో బ్రిజేష్ కుమార్ పాండే అనే వ్యక్తి నుండి 650 గ్రాముల అమ్మకానికి సిద్ధంగా ఉన్న గంజాయి పాకెట్స్ బాలానగర్ ఎస్ ఓ టి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా ఎస్ ఓ టి పోలీసులకు అందిన సమాచారం మేరకు మేడ్చల్ టీమ్ కె పి హెచ్ బి పోలీస్ స్టేషన్ పరిధిలోని వేదా హాస్టల్ లో ఉంటున్న నందిగామ సాయి తేజ (పాత నేరస్థుడు) మరియు కొత్తపల్లి నాగ శ్రీనివాస్ అనే ఇద్దరు యువకులను పట్టుకుని వారు ఉంట్టున్న రూం నంబర్ 301 నుండి అమ్మకానికి సిందం చేసిన 750 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకొని కె పి హెచ్ బి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



ఉప్పల్ మెట్రో వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు మండవ శ్రీశైలం జన్మదినోత్సవం సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఉప్పల్ మెట్రో వాకర్స్ అసోసియేషన్ సభ్యుల దృశ్యం. - ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

# రంజాన్ మాసానికి వక్ఫ్ బోర్డు నుండి పూర్తి సహకారం



కూకట్ పల్లి : మార్చి 1(వాయిస్ టుడే) రంజాన్ మాసం సందర్భంగా అడ్వొకేట్ హుస్సేనీ భాయ్ మరియు మాజీ డివిజన్ అధ్యక్షులు ఎండీ చున్ను పాషా ఆధ్వర్యంలో తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ సాహబ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జి బండి రమేష్ మరియు తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ సాహబ్ విచ్చేసి కూకట్‌పల్లి మసీదును సందర్శించి మసీదు అధ్యక్షులందరికీ ఇన్సూరెన్స్ అందించారు. రంజాన్ మాసం సందర్భంగా వక్ఫ్ బోర్డు నుండి పూర్తి సహాయం అందించారు. మరియు హుస్సేనీ భాయ్‌కు అడ్వొకేట్‌గా నియమితులైన సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ భాయ్‌కు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్, షేక్ మోసిన్ నయీం, ఎమ్‌డి అహ్మద్ అల్లావుద్దీన్, అమీర్,జాకీర్, జహీర్, ఖాజా, వసీం, ముదాసిర్, ముక్తార్, ఇర్ఫాన్, అస్లాం, సోఫీ, అక్బర్, కిరణ్ గౌడ్, శంకర్, సాజిద్, షౌకత్, తదితరులు ధన్యవాదాలు తెలిపారు.

# సమస్యల వలయంలో యాచారం బస్టాండ్

**కనీస సౌకర్యాలు లేక ప్రయాణికుల ఇక్కట్లు: మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహా**



ఇబ్రహీంపట్నం: మార్చి1(వాయిస్ టుడే) రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలో ఉన్న ఆర్టీసీ బస్ బస్టాండును సందర్శించి సిపిఎం పార్టీ యాచారం మండల కార్యదర్శి అల్లంపల్లి నరసింహ, ప్రయాణికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దీంతో ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇక్కట్లను చెబుతూ ఆవేదన వ్యక్తం చేశారు. అల్లంపల్లి నరసింహ మాట్లాడుతూ ప్రయాణికులకు బస్టాండులో త్రాగునీరు, కరెంట్ సదుపాయాలు లేక త్రీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు మరుగు దోడ్ల సౌకర్యం లేకపోవడంతో నాన్నవస్తలు ఎదుర్కోవాల్సి వస్తుందని వాపోయారు. బస్టాండ్ ఆవరణంలో సిసి కాంక్రీట్ లేక మట్టిరోడు ఉండడంతో, పాటుగా వచ్చే పోయే వాహనాల ద్వారా దుమ్ము ధూళి రేగుతున్న కారణంగా ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. బస్టాండ్ ఆవరణలో సిసి కాంక్రీట్ వేయాలని, రాత్రి సమయంలో సెక్యూరిటీ గార్డును ఎర్పాటు చేయాలని సిపిఎం పార్టీ ద్వారా డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో యాజమాన్యం, వెంటనే యాచారం మండల కేంద్రంలో ఉన్న బస్టాండులో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు పెరుమండ్ల అంజయ్య, పెండ్యాల బ్రహ్మయ్య, సభావట్ చందు నాయక్, ఆలంపల్లి జంగయ్య పాల్గోన్నారు.




# చాయ్ దునియా, జ్యూస్ వారల్డ్ షాపులను ప్రారంభోత్సవం చేసిన కార్పొరేటర్ ఉప్పలపాటి

శేరిలింగంపల్లి : మార్చి 1(వాయిస్ టుడే) మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ దునియా, జ్యూస్ వారల్డ్ షాపులను శుక్రవారం స్థానిక నాయకులతో కలసి డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో భగవాన్, సమ్మెట ప్రసాద్, ప్రసాద్, సురేంద్ర బాబు, చైతణ్య , మరియు కాలని వాసులు పాల్గొన్నారు.



# జడ్పీహెచ్ఎస్ పొల్కంపల్లీలో మాక్ పోలింగ్

**ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన సదస్సు**

**ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం: మార్చి1(వాయిస్ టుడే) రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఎన్నికల సందడే నెలకొంది, విద్యార్థుల్లో సైతం ఎలక్షన్ల జోష్ పెరిగింది. ఈ తరుణంలో శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలో పొల్క%శీ%పల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించి, తద్వార ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో, విద్యార్థులు ఉత్సహంగా మాక్ పోలింగ్‌లో పాల్గొన్నారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులు దీరారు. నామినేషన్లు దాఖలు చేయడం, బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేయడం, ఓట్ల లెక్కింపు, ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే అంశాలపై అవగాహన కల్పించారు. ఓటర్లుగా, అభ్యర్థులుగా, ఎన్నికల అధికారులుగా విద్యార్థులు వ్యవహరించారు. మాక్ ఎన్నికల సందర్భంగా పాఠశాలలో పూర్తిగా ఎన్నికల వాతవరణం నెలకొంది. పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఇందిరా, హలీమ్, దత్తాత్రేయ, అశ్విని, కార్యక్రమాని పర్యవేక్షించారు.

# ప్రజాపాలనకు ఆకర్షితులై పలువురు కాంగ్రెస్ లో చేరిక



కూకట్పల్లి : మార్చి 1(వాయిస్ టుడే) రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై పలువురు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు శుక్రవారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, సీనియర్ నేతలు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొండకింది పుష్పారెడ్డి సమక్షంలో పులి శివకుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. పులి శ్రీకాంత్ పటేల్ గౌడ్, బైరగోని సదానందం గౌడ్, రవి ముదిరాజ్, దండు రవి చంద్ర గౌడ్, బీఎస్ఎస్ కుమార్, పుర్ర చంద్రిక, రాజేష్ తదితరులు చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు నిరు పేదలకు ఎంతగానో ఉపయోగ పడుతాయని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజల అభివృద్ధి కోసం ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలపరుస్తూ ప్రజాపాలనకు కృషి చేస్తామని వారు తెలిపారు.

# మేయర్ అధ్యక్షతన పిర్జాదిగూడలో సర్వసభ్య సమావేశం..!

వాయిస్ టుడే న్యూస్, మార్చి 01 మేడిపల్లి : పీర్జాదిగూడ నగరాన్ని మోడల్ సిటీ గా మార్చాలనే లక్ష్యంతో ప్రజలకు నాలుగు సంవత్సరాల నుండి పారదర్శక పాలన అందిస్తూ మెరుగైన మౌళిక సదుపాయలు కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సంబంధిత అధికారులు తమకు అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేసి అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని దిశానిర్దేశం చేయడం జరిగింది. నగర పరిధిలో ప్రజలకు అవసరమైన త్రాగునీరు, సిసి రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ ఇతర సమస్యలు లేకుండా చూడాలని సూచించడం జరిగింది.



**ప్రధానంగా చర్చించిన అంశాలు :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 100% చెత్త రహితంగా తీర్చిదిద్దడానికి మరో ముందడుగు వేస్తూ ITC స్వచ్ఛంద సంస్థలతో నగర పరిధిలో ఉత్పత్తి ఆయ్యే పొడి చెత్త నిర్వహణకు సంబంధించి MOU ఒప్పందం చేసుకోబోతున్నట్లు తెలిపారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో తడి, పొడి చెత్త సేకరణ 100 శాతం జరుగుతుండటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రజలందరూ నగర స్వచ్ఛతలో భాగస్వామ్యం అవుతుండటం అభినందనీయమన్నారు. "బర్తన్ బ్యాంక్ (స్టీల్ పాత్రల బ్యాంక్)"నగర పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నుండి పెరుగుతున్న కాలుష్యం మరియు దాని ప్రమాదకరమైన ప్రభావాలు ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వాటి నివారణకు "బర్తన్ బ్యాంక్ (స్టీల్ పాత్రల బ్యాంక్)" లను మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసామన్నారు. చిన్న చిన్న ఫంక్షన్‌లలో కూడా ప్రజలు ప్లాస్టిక్‌ను ఎక్కువగా వినియోగిస్తున్నారు దీని వల్ల పెద్దఎత్తున వ్యర్థాలు ఉత్పన్నమవుతున్నాయి, కావున పుట్టినరోజు వేడుకలు, వివాహం మరియు ఇతర పార్టీలలో సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రణ చేయడానికి వీటిని వినియోగించుకొని స్వచ్ఛ పీర్జాదిగూడ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కాగలరు.

జంతు జనన నియంత్రణ, వీధి కుక్కల కోసం యాంటీ రేబిస్ టీకాలు ఇచ్చే బ్లూక్రాస్ సంస్థతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఎంఓయూ చేసుకోవడం జరిగిందని వీధి కుక్కల బెడదకు శాశ్వత విముక్తి కల్పించేందుకు మరింత విస్తృతమైన ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రజల భాగస్వామ్యంతో గతంలో ఏబీసీ (ఎనిమల్ బర్త్ కంట్రోల్) నందు 50% వీధి కుక్కలకు ఆపరేషన్లు జరిగాయని మిగిలిన వాటికి కూడా పూర్తి చేయాలని, అలాగే ఆపరేషన్లు చేసిన కుక్కలకు ఖచ్చితంగా రేడియం ట్యాగ్ వేయడం జరుగుతుందన్నారు. కుక్క కాటుకు గురైన వెంటనే చికిత్స అందించేలా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని యూ.పీహెచ్ సీ. మరియు బస్తీ దవాఖానలలో యాంటీ రేబీస్ టీకాలు కూడా అందుబాటులో ఉంచడం జరిగింది. నగర పరిదిలో తాగునీటి సమస్య లేకుండా క్రమంతప్పకుండ మంచినీరు సరఫరా చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే పీర్జాదిగూడ 50 లక్షల నీటి నిల్వ సామర్థ్యం, మేడిపల్లి లో 20 లక్షలు, పర్వతాపూర్ లో 20 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన రిజరాయర్లు నిర్మాణం చేయడం జరిగిందని త్వరలోనే వాటిని వినియోగంలోకి తీసుకువచ్చి ప్రజలకు మంచి నీటి సమస్య తీర్చడం జరుగుతుందని తెలిపారు. అలాగే అవసరమైన చోట కొత్త పైప్ లైన్ తో పాటు జంక్షన్ నిర్మించడం అవసరముందని వాటిని జలమండలి అధికారులు ప్రత్యేక దృష్టి కేటాయించి పూర్తి చేయాలని కోరారు. నగర పరిధిలో HMWS&SB ద్వారా మంచి నీటి సరఫరా జరుగుతున్నందున గతంలో గృహాలకు మంచి నీటి కనెక్షన్ ఉండి CAN నెంబర్ లేనివారు తప్పని సరిగా జలమండలి అధికారులను సంప్రదించి CAN నెంబర్ తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. నగర పరిదిలో పెండింగ్ లో ఉన్న వివిధ అభివృద్ధి పనులు పీర్జాదిగూడ నుండి కచావాని సింగారం వరకు 26 కోట్లతో నిర్మితమవుతున్న 4 లైన్ల రోడ్డు పనులు, రూ 110 కోట్లతోచేపట్టిన స్ట్రోం వాటర్ డ్రైన్ నిర్మాణ పనులు, మినీ ట్యాంక్ బండ్(పీర్జాదిగూడ పెద్ద చెరువు) చుట్టూ వాకింగ్ ట్రాక్ (నెక్లెస్ రోడ్డు) నిర్మాణం మొదలైన పనులు త్వరిత గతిన పూర్తి చేసేవిదంగా అవసరమైన నిధులు మంజూరు చేయాలని అవసరమైతే పాలక మండలి స్వయంగా వెళ్లి ముఖ్యమంత్రి గారికి వినతి పత్రం అందజేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమీషనర్ త్రిలేశ్వర్ రావు,మానేజర్ జ్యోతి, HMWS&SB DGM నిర్మల, AE తిరుపతి, టౌన్ ప్లానింగ్ ACP శ్రీనివాస్, AE బిక్షపతి, RO శ్రీనివాస్ రెడ్డి, UPHC డాక్టర్ ప్రతిభ, డాక్టర్ ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.



## కబ్జాలనుండి ప్రభుత్వ భూములు కాపాడండి..!

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి..!**

వాయిస్ టుడే న్యూస్, మార్చ్ 01 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి లోని %ఎవీణూ% లే అవుట్ కు హద్దులలో ఉన్న ప్లాట్లు ఆక్రమణకు గురి అవుతున్న కారణంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు తుంగతుర్తి రవి నేత్రుత్వంలో అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను పరిశీలించటం జరిగింది. వీటిని కబ్జాలు చేసి అక్రమంగా కట్టడాలు చేపట్టిన భూ బకాసురుల పైన సమగ్ర సమాచారం తో కలెక్టర్ కి కంప్లైంట్ చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మోహన్, పవన్ గౌడ్, నగేష్, రంజిత్ రెడ్డి, ఐలేష్ యాదవ్, జంగా చారీ,కవిడె కుమార్, సుదర్శన్ రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు వరం గృహజ్యోతి పథకం

**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద మధ్యతరగతి వర్గాలకు వరంగా మారుతున్నాయని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర అభివృద్ధినే ధ్యేహంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.రాష్ట్రంలో గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ పథకాల అమలు సందర్భంగా శుక్రవారం చిలుకానగర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే రెండు పథకాలు అమలవుతుండగా కొత్తగా మరో రెండు పథకాలు అమల్లోకి రావడం హర్షించదగ్గ విషయంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,బజారు జగన్నాథ్ గౌడ్,ఆగం రెడ్డి,నల్లవెల్లి మహేష్ ముదిరాజ్ ,ముల్కపల్లి రాజేష్ ముదిరాజ్ ,బూర్గుల రమేష్ గౌడ్ ,బొట్టు రాజేష్ ,మంచాల రఘు ,పల్లె రమేష్ గౌడ్ ,మహిళా కాంగ్రెస్ నాయకులు సుశీల,అమర్ ,సత్యం ,పాస్తా శ్రీరాములు ,దండుగల శంకర్ ,గండికోట గణేష్ ,శ్రవణ్ ,జగదీష్ ,కిరణ్ కుమార్ దేవిడ్ ,సుదుగు భాస్కర్ రెడ్డి ,రమేష్ ,రాజేష్ ,రాధా కృష్ణ ,ప్రేమలత ,గీత ,శోభ రెడ్డి ,సంధ్య ,విజయ ,నీళ్ల ,భాగ్యలక్ష్మి ,జోతి ,రమాదేవి ,సునీత ,పూర్ణిమ ,లలిత ,మౌనిక ,లక్ష్మి ,బి .సి సెల్ ,ఎస్ సి సెల్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## మేడిగడ్డకు బయలుదేరిన బీఆర్ఎస్ నేతలతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- బీఆర్ఎస్ నేతలు మేడిగడ్డకు బయలుదేరారు. కేటీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో పాటు ఇతర ముఖ్య నేతలు దాదాపు 200 మంది బస్సులో పయనమయ్యారు. ఈ టూర్లో భాగంగా అన్నారం బ్యారేజ్ను కూడా సందర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో రావుల చంద్రశేఖరరెడ్డి తో తెలంగాణ భవన్ వద్ద ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లు కూడా పాల్గొన్నారు.



## టాలెంట్ టెస్ట్‌లో గెలుపొందిన విద్యార్థికి అభినందన

భీమదేవరపల్లి వాయిస్ టుడే మార్చి 1 : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని కూన రచన, స్థానిక ఎస్ ఆర్ టి జూనియర్ కళాశాల లో గురువారం జరిగిన టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతి గెలుపొందింది. రచన ప్రథమ స్థానం కైవసం చేసుకోవడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. ప్రభావతి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రచనను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ప్రభావతి మాట్లాడుతూ మూడు మండలాల స్థాయిలో, సుమారు 170 మంది విద్యార్థుల్లో నిర్వహించిన టాలెంట్ టెస్టులో తమ పాఠశాల ప్రథమ స్థానంలో నిలవడం గొప్ప విషయం అన్నారు. ఇదే విధంగా పది పరీక్షల్లో సైతం ఉత్తమ ప్రతిభ కనపరచాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు రచనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి జవహర్, జ్యోతి, అనురాధ, సుకన్య, అరుణ, రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోయిన్పల్లి మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

**ఐదు గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టబడి ఉన్నది: చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మార్చి 1: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రం తో పాటు తడగొండ, స్తంభంపల్లి, గుండన్నపల్లి, కోరెం, బూరుగుపల్లి ,గ్రామాల్లో నిర్మాణానికి భూమి పూజ చేశారు. 35 లక్షల రూపాయల నిధులతో సిసి రహదారులకు భూమి పూజ చేశారు అనంతరం ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో గ్రామాలు అభివృద్ధి పథంలో ఉంచేందుకు కృషి చేస్తామని అన్నారు. బోయిన్పల్లి లోని ఆదర్శ పాఠశాలకు రహదారి లేక చా సమస్య పరిష్కరించలేదని ఎమ్మెల్యే గెలిచిన వెంటనే నా దృష్టి తీసుకురావడంతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు ఆదర్శ పాఠశాలలో ఏ సమస్య లేకుండా చూస్తానని అన్నారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు ఈ సందర్భంగా పలువురు పూలబోకెలతో శాలువాలతో మేడిపల్లి సత్యం కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పర్లపల్లి వేణుగోపాల్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పూస రవీందర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణరెడ్డి, ప్రొఫెసర్ హరికృష్ణ, సింగిల్ విండోల ఫోరం జిల్లా అధ్యక్షులు తీపి రెడ్డి కిషన్ రెడ్డి, తాసిల్దార్ పుష్పలత, ఏనుగుల కనుకయ్యా , బోయిని ఎల్లేష్ యాదవ్ ,పిట్టల మోహన్, నక్క శ్రీకాంత్, గుంటి జలంధర్, నల్ల మోహన్ ,కన్నం రాజు ఉన్నారు.



వాయిస్ టుడే - జమ్మికుంట: శుక్రవారం ఉదయం జమ్మికుంట హౌసింగ్ బోర్డ్ కాలనీలో వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ అధ్వర్యంలో వార్డు స్పెషల్ డ్రైవ్ చేయడం జరిగింది. మురుగు కాలువలు చెత్త ప్లాస్టిక్ రహిత వస్తువులతో కాలువలు నిండి ఉన్నాయి. ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని దృష్టికి వచ్చిన వెంటనే మున్సిపల్ సిబ్బందితో కాలువలను నీటిగా చేసి చెత్తను తొలగించడం జరిగింది. వెంటనే బ్లీచింగ్ పౌడర్ కాలువల వెంబడి చల్లించడం జరిగింది. ప్రజలు ఆరోగ్యకరమైన జీవితం గడపాలని కోరుతూ మురికి కాలువలో చెత్త ప్లాస్టిక్ కవర్స్ బాటిల్స్ వేయవద్దని ప్రజలను కోరడం జరిగింది.

# 6 గ్యారంటీలు అమలు చేసేదాకా వదిలపెట్టబోం..

**ఆరోపణలు చేసుకుంటూ కాలయాపన చేసే పార్టీలు కావాలా?**

**హామీల అమలు కోసం కొట్లాడే బీజేపీ కావాలా?**

**మోదీని మళ్లీ ప్రధానిని చేసుకుందాం తెలంగాణకు అధిక నిధులు తెచ్చుకుందాం**

**కమలాపూర్ ప్రజాహిత యాత్రలో బండి సంజయ్ వ్యాఖ్యలు**





కమలాపూర్ మార్చి (వాయిస్ టుడే)ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లో 6 గ్యారంటీల అమలు కోసం పోరాడుతున్న బీజేపీ కావాలా? ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకుంటూ హామీల అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కావాలా? ప్రజలు తేల్చుకోవాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కోరారు. 6 గ్యారంటీలను అమలు చేసేదాకా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ప్రభుత్వంపై వివిధ రూపాల్లో ఒత్తిడి తెస్తూనే ఉంటామన్నారు. ఒకనాడు మేడిగడ్డ సందర్శనకు వెళితే పోలీసులతో అడ్డుకుని కొట్టించిన బీఆర్ఎస్ నేతలకు ఇయాళ అదే గతి పట్టిందని పేర్కొన్న బండి సంజయ్ కాలం ఎవరినీ వదిలిపెట్టబోదనే దానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని అన్నారు. ప్రజాహిత యాత్రలో భాగంగా ఈరోజు సాయంత్రం హుజూరాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండల కేంద్రానికి విచ్చేసిన బండి సంజయ్ కు ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. పూలు చల్లి కొందరు, మంగళహారతి పట్టి మహిళలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీమంత్రి ఈటల రాజేందర్ సోదరుడు ఈటల భద్రయ్య ఆహ్వానం మేరకు స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఈటల నివాసానికి వెళ్లిన బండి సంజయ్ తేనీరు సేవించారు. అనంతరం కమలాపూర్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ముఖ్యాంశాలు

అందరం బాగుండాలి. అందులో నేనుండాలని భగవంతుడిని ప్రార్థించండి.అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించి 5 శతాబ్దాల చిరకాల వాంఛను నెరవేర్చిన నరేంద్రమోదీని మళ్లీ ప్రధానిని చేద్దాం చేసిన కేసీఆర్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతోపాటు ప్రజా సమస్యలపై కొట్లాడిన పార్టీ బీజేపీ నాపై వంద కేసులు పెట్టారు. 2సార్లు జైలుకు పంపిన భయపడలేదు.బీజేపీ కార్యకర్తలపై కేసులు పెట్టినా బెదరలేదు ఢిల్లీలో మోదీ ప్రభుత్వం పైసలు పంపితే... తెలంగాణలో నాటి ప్రభుత్వం దారి మళ్లించింది కేంద్రంలో రామరాజ్యం నడుస్తోంది.తెలంగాణలో 10 ఏళ్లపాటు రాక్షస రాజ్యం నడిచింది వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తోంది.10 ఏళ్లలో బీఆర్ఎస్ కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదు.కాంగ్రెస్ కూడా ఇప్పటికీ ఒక్క కొత్త రేషన్ కార్డు ఇయ్యలేదు.మహిళలకు రూ.2500లు, రూ.4 వేల పెన్షన్, రూ.15 వేల రైతు బంధు, రూ.2 లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, రూ.5 లక్షల నగదు సాయం చేశారా రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రేషన్ కార్డు ఉన్నవాళ్లకే ఇస్తామంటూ అందులోనే కోత పెట్టిన ఘనత కాంగ్రెస్ దే గ్యాస్ కనెక్షన్ మహిళల పేరిట ఉంటేనే రూ.500లకు సిలిండర్ ఇస్తామంటూ మెలికపెట్టి 50 లక్షల కుటుంబాలకు సబ్సిడీ ఎగ్గొడుతోంది 6 గ్యారంటీల అమలుపై కాంగ్రెస్ పెట్టిన గడువు మరో 20 రోజులే ఉంది త్వరలోనే ఎన్నికల కోడ్ వస్తుందని అందరికీ తెలుసు ఎన్నికల కోడ్ వచ్చేలోగా 6 గ్యారంటీలను అమలు చేసి తీరాల్సిందే.నేను హామీలను ప్రస్తావిస్తే కాంగ్రెస్ నేతలు ఛలో పాలమూరు రంగారెడ్డి అంటున్నరు. బీఆర్ఎస్ నేతలు ఛలో మేడిగడ్డ అంటున్నరు.ఒకనాడు మేం మేడిగడ్డకు పోతే మమ్ముల్ని పోలీసులను పెట్టి కొట్టించిన బీఆర్ఎస్ నేతలకు ఇయాళ అదే గతిపట్టింది కాళేశ్వరం పేరుతో దోచుకున్న కేసీఆర్ ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? కేసీఆర్ కుటుంబ ఆస్తులను ఎందుకు స్వాధీనపర్చుకోవడం లేదు?

6 గ్యారంటీలను అమలు చేసేలా పోరాటం చేయడమే బీజేపీ విధానం ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ హామీలు అమలు కాకుండా డ్రామాలాడుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ కావాలా? 6 గ్యారంటీల అమలు కోసం నిజాయితీగా కొట్లాడుతున్న బీజేపీ కావాలా? ప్రజలు ఆలోచించాలి గత 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.5 లక్షల కోట్ల అప్పు చేసి పుట్టబోయే బిడ్డపైనా అప్పు భారం మోపింది. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం 2 నెలల్లోనే రూ.10 వేల కోట్ల అప్పు చేసి భవిష్యత్ తరాలపైనా భారం మోపుతోంది తెలంగాణ అప్పుల నుండి బయటపడాలంటే రాబోయే ఎన్నికల్లో బీజేపీకే ఓటేయండి. మోదీని మళ్లీ ప్రధానిని చేసుకుందాం.తెలంగాణకు అధిక నిధులు తెచ్చుకుందాం

# మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించిన MRPS MSP పార్టీ నాయకులు



భీమదేవరపల్లి వాయిస్ టుడే మార్చి 1 : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్అంబేద్కర్ కూడలి వద్ద శుక్రవారం రోజున MRPS MSP నాయకుల ఆధ్వర్యంలో షెడ్యూల్ వర్గీకరణ సాధనలు భాగంగా అమరులైన మృతవీరులకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమం మండల ఇంచార్జి నాగిళ్ల చందర్ ఆధ్వర్యంలో జరిగినది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి మాదిగ మాట్లాడుతూ షెడ్యూల్ కులాల వర్గీకరణ కోసం 1994-7-7 శ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆధ్వర్యంలో ఏర్పడిన ఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఎన్నో అలుపెరుగని పోరాటాలు చేసి మా మాదిగ ప్రాణాలు సైతం కోల్పోయాము ఒక దిక్కు ఎస్సి వర్గీకరణ పోరాటం చేసుకుంటానే చిన్నపిల్లల గుండె జబ్బుల కోసం పోరాటం చేసి పిల్లలకు ఉచితంగా గుండె ఆపరేషన్ చేయించడం జరిగింది. ఆ ఉద్యమం ఫలితంగానే ఆరోగ్యశ్రీగా ఏర్పడిందని అప్పుడున్న ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు అసెంబ్లీలో ప్రసంగించడం జరిగింది మా మాదిగ ఉపకులాలైన బుడగజంగా కులమునకు జిల్లాలోనే క్యాస్ట్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంది ఆ రోజుల్లో బుడగజంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రహించిన మందకృష్ణ మాదిగ గారు మండలంలోని వారికి కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని పోరాటం వల్ల ఈరోజు మండలంలోని కుల సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంది వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు 200 ఉన్న పింఛను మందకృష్ణ మాదిగ గారి ఆధ్వర్యంలో పోరాటం చేయడం వల్ల 2000 3000 రూపాయలు పింఛన్ తీసుకోవడం జరుగుతుంది అలాగే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రేషన్ బియ్యం ఒకరి మీద నాలుగు కిలోల బియ్యం ఇస్తే ఆ బియ్యం సరిపోవట్లేదని ఆకలి కేకల పూరి యాత్ర పెట్టి రాష్ట్రమంతా తిరిగి ఉద్యమాన్ని చేపడితే ఈరోజు ఆరు కిలోలు ఇవ్వడం జరుగుతుంది ఇలా ఎన్నో సామాజిక వర్గానికి ఎమ్మార్పీఎస్ అండగా నిలబడి ఎన్నో కార్యక్రమాలు చేయడం జరుగుతుంది ఇప్పుడున్నటువంటి సమయంలో సుప్రీంకోర్టులో షెడ్యూల్ వర్గీకరణ గురించి వాదోపవాదాలు జరిగాయి ఇప్పుడు జరుగుతున్న సుప్రీం కోర్టులో వర్గీకరణ జరగాలని మాదిగల మాదిగ ఉపకులాలు న్యాయం జరుగుతుందని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నాగిళ్ల చందర్ పార్నందుల సురేష్ కనుక రాజ్ కుమార్ మిట్టపల్లి రమేష్ మాడుగుల ప్రతాప్ వంగ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ అధికారం సాధించింది అడెల్లి పోచమ్మ మొక్కు తీరింది

– సిరిపురం నాగప్రసాద్

కరీంనగర్ మార్చ్ 01(వాయిస్ టుడే)అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం సాధించిన సందర్భంగా అడెల్లి పోచమ్మ తల్లి కి ప్రత్యేక మొక్కులు చెలించిన కిసాన్ మిత్రమండలి సభ్యులు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం సాధించాలని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, రేవంత్ రెడ్డి అభిమానులు, కిసాన్ మిత్ర మండలి సభ్యులు గత ఏప్రిల్ మాసంలో నిర్మల్ జిల్లా సారంగపూర్ మండల కేంద్రం అడెల్లి గ్రామంలోని ఎంతగానో ప్రసిద్ధిగాంచిన శ్రీ మహా పోచమ్మ దేవస్థానం పోచమ్మ తల్లిని దర్శించుకుని నాడు మొక్కిన మొక్కులను అమ్మవారికి అప్పగించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కిసాన్ మిత్ర మండలి నాయకుడు సిరిపురం నాగప్రసాద్ మాట్లాడుతూ అడెల్లి పోచమ్మ తల్లి దివ్య ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రం లో అధికారం సాధించి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం చాలా సంతోషంగా ఉందని, రాబోతున్న పోతున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం సాధించి రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా నిలవాలని అమ్మ వారిని కోరుకోవడం జరిగిందని తెలిపారు. ఇంత చక్కని పవిత్రమైన కార్యక్రమంలో తనతో పాటు పాల్గొన్న కిసాన్ మిత్రమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కిసాన్ మిత్ర మండలి సభ్యులు రాజేశం, రాచమల్ల సుధాకర్, సంపత్, కిరణ్, మనోహర్, రాజు, అంజయ్య, రాజ్ కుమార్, బాబు, సంపత్ కుమార్, సురేష్, సంతోష్, సంపత్ కుమార్, పాల్గొని దైవ దర్శనంలో భాగ్యస్వాములు అయ్యారు.

## కరీంనగర్ టౌన్ డివిజన్ నందు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన ఆర్ఎఎఫ్ (రాపిడ్ యాక్షన్ ఫోర్స్) బలగాలు



కరీంనగర్ మార్చ్ 01(వాయిస్ టుడే)ఫెమిలైజేషన్ ఎక్సర్సైజ్ లో భాగంగా కరీంనగర్ కు విచ్చేసిన రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో శుక్రవారం నాడు కరీంనగర్ టౌన్ డివిజన్ లోని గతంలో జరిగిన సంఘటనల ఆధారంగా గుర్తించిన పలు సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్నందు ఆర్ ఏ ఎఫ్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు మరియు స్పెషల్ యాక్షన్ టీం పోలీసులు పాల్గొన్నారు. కరీంనగర్ తెలంగాణ చౌక్ నుండి ప్రారంభమైన ఈ ఫ్లాగ్ మార్చ్ గీతాభవన్ నుండి గోదాం గడ్డ , కాశ్మీర్ గడ్డ రైతు బజార్ వరకు తరువాత కిసాన్ నగర్ , హుస్సేనిపుర ప్రాంతాల్లో కొనసాగింది. రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సేవలు వినియోగించనున్నామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ అడిషనల్ కమాండెంట్ బిస్వ రంజన్ సాహు అడిషనల్ డీసీపీ సి రాజు, ఏసీపీ నరేందర్,, ఇన్స్పెక్టర్ లు రవీంద్ర రోషన్ (ఆర్. ఏ. ఎఫ్) లలితగోప్ నారాయణ్ (ఆర్ . ఏ. ఎఫ్) , వెంకటేష్ , శ్రీనివాస్ , సురేష్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు గౌరవప్రదంగా అందాల్సిన సంక్షేమ పథకాలు, ఇళ్ల స్థలాలుకు కృషి చేస్తా..

## మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి..!



పెద్దపల్లి జిల్లా: మార్చి. 1 (వాయిస్ టుడే) గోదావరిఖని: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జర్నలిస్టుల అవసరాలు, వారికి అందాల్సిన సంక్షేమం గురించి పూర్తిగా అవగాహన ఉందని, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా పదవి బాధ్యతలు తీసుకున్న, కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్, సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, తనను చైర్మన్ గా నియమించిన ముఖ్యమంత్రిని రెండు రోజుల క్రితం కలసి ధన్యవాదాలు తెలిపిన సందర్భంలో రాష్ట్ర జర్నలిస్టుల సమస్యల గురించి క్షుణ్ణంగా చర్చించినట్లు తెలిపారు. జర్నలిస్టులకు ఇవ్వాల్సిన ఇండ్ల స్థలాల విషయంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వ స్థలాలను గుర్తించవలసిందిగా ప్రభుత్వం ఆదేశాలు ఇస్తున్న దని తెలిపారు.

హైదరాబాద్లోని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ సభ్యులు ఒక్కొక్కరు తమకు రావలిసిన ఇళ్ల స్థలాల కోసం 17 సంవత్సరాల క్రితం రెండున్నర లక్షల రూపాయలు కట్టారని, వారికి ఇవ్వాల్సిన ఇంటి స్థలాలు వెంటనే ఇవ్వడానికి కృషి చేస్తానని అన్నారు. గత 17 సంవత్సరాల లో దాదాపు 60 మంది జర్నలిస్టులు ఇంటి స్థలాలు అందకుండానే చనిపోయారని గుర్తు చేశారు. హైదరాబాద్ లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఒకే చోట కాకుండా నగరానికి నాలుగు వైపుల గుర్తించి ఎవరికి ఎక్కడ ఇష్టముంటే అక్కడనే ఇస్తే బాగుంటుందని అన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హెల్త్ కార్డులు అన్ని ఆసుపత్రులలో పనిచేసే విధంగా ఆదేశాలు ఇచ్చేలా కృషి చేస్తానని అన్నారు. లేదా జర్నలిస్ట్ కూడా కొంత సొమ్మును హెల్త్ కార్డు కోసం కట్టి మంచి చికిత్స అన్ని ఆసుపత్రులలో పొందే విధంగా ప్రయత్నిస్తామని అన్నారు.

రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్, ఇంటి స్థలం, హెల్త్ కార్డు వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి ముఖ్య పౌర సంబంధాల అధికారి, అయోధ్య రెడ్డి, జర్నలిస్ట్ పక్షపాతి అని, ఆయన సహకారంతో జర్నలిస్టులకున్న సమస్యలను అధిగమించడానికి కృషి చేస్తానని అన్నారు. పత్రిక యాజమాన్యాలను పక్కనపెట్టి పత్రికా విలేకరులు జర్నలిజం ప్రమాణాలను పెంచడానికి కృషి చేయాలని అన్నారు. ప్రజల నుండి వ్యతిరేకత వస్తున్నది కనుక విలేకరులు జాగ్రత్తగా రిపోర్టింగ్ చేసి ప్రజా పక్షపాతిగా పనిచేయాలన్నారు.

ఇండ్ల స్థలాల విషయంలో న్యాయపరమైన ఇబ్బందులు ఉంటే అడ్వకేట్ జనరల్ సలహా తో పరిష్కరించుకోవాలని ముఖ్యమంత్రి సలహా ఇచ్చారని అన్నారు. మీడియా అకాడమీ కి కావాల్సిన బడ్జెట్, కార్యాలయానికి కావాల్సిన భవనం, అవసరమైన సిబ్బంది, అన్ని సౌకర్యాలు అందించే ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి తన ముఖ్య కార్యదర్శిని ఆదేశించారని తెలిపారు.

ముఖ్యమంత్రి ముఖ్య పౌర సంబంధాల అధికారి, అయోధ్య రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇవ్వాల్సిన ఇండ్ల స్థలాల విషయంలో కొంత కాలయాపన జరిగిన విషయం వాస్తవమని, వారికి గౌరవప్రదంగా రావలసిన ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని అన్నారు, త్వరలోనే దీనిని పరిష్కరించాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖ, ప్రత్యేక కమిషనర్, హనుమంతరావు మాట్లాడుతూ జర్నలిజం లో పుట్టి, పెరిగి వారి అవసరాల గురించి క్షణం క్షణం ఆలోచించే వ్యక్తి శ్రీనివాసరెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ గా రావడం జర్నలిస్టుల అదృష్టమని అన్నారు. సమాజంకోసం తపించే వ్యక్తి జర్నలిస్ట్ అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. మానవీయ కథనాలు ఎన్నో రాసి ప్రభుత్వం దృష్టికి, సమాజం ఉన్న లోటుపాట్లను తెచ్చేవాడు జర్నలిస్టు, అట్టి సమాజసేవకుడికి సదుపాయాలు కల్పించడానికి, అధికారిగా తన బాధ్యతలు నిర్వర్తి స్తానని అన్నారు.



## అక్షితను ఘనంగా సన్మానించి అభినందించిన జాతీయ క్రీడాకారులు అంబాల ప్రభాకర్ (ప్రభు)

వాయిస్ టుడే – జమ్మికుంట: తమిళనాడు లోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడింలో ఫిబ్రవరి 27నుండి 29 జరిగిన – 46 KG వయస్సులో విజయవంతంగా రెండో రౌండ్ పూర్తి చేసుకొని మూడవ రౌండ్ లో తృతీయ స్థానం సాధించి బ్రాంజ్ మెడల్ అందుకొని వచ్చిన వీణవంక మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బబ్బూరి అక్షిత వీణవంక ప్రభుత్వ హైస్కూల్ లో 10 వ తరగతి చదువుకుంటూ క్రీడలపై ఉన్న మక్కువతో తైక్వాండో అనే క్రీడను ఎంచుకొని తైక్వాండో అసోసియేషన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి బావు సంపత్ దగ్గర శిక్షణ పొంది రాష్ట్ర, సౌత్ జోన్ లో మెడల్ సాధించి ఆల్ ఇండియా జాతీయ స్థాయి పోటీలు ఒడిశా రాష్ట్రంలోని కటక్ లో పోటీలు ఎంపిక కావడం అభినందనీయం అని కొనియాడారు. అదే విధంగా ఆల్ ఇండియా నేషనల్ మీట్ లో మెడల్స్ సాధించి ఈ ప్రాంతానికి గొప్ప పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం విజయం సాధించిన బబ్బురి అక్షిత ను కోచ్ బావు సంపత్ లను శాలువ కప్పి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ క్రీడాకారుల అంబాల ప్రభాకర్ రావు మాట్లాడుతూ చదువుతోపాటు మానసిక ఉల్లాసానికి సమాజంలో గౌరవాన్ని తీసుకువచ్చేలా తోడ్పడతాయని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు చెడు వ్యసనాలకు చెడు ఆలోచనలకు దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్తు కోసం బాగా చదువుతూ మక్కువ పెంచుకొని తల్లిదండ్రులు కన్నా కలలను సాకారం చేస్తూ గొప్ప పేరు తెచ్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో అసోసియేషన్ వీణవంక అధ్యక్షులు నీల నాగ రాజు పాల్గొన్నారు.



## డ్రాలో ఎంపిక చేసిన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఎమ్మెల్యేకు వినతి పత్రం

పెద్దపల్లి జిల్లా: మార్చ్ 1 (వాయిస్ టుడే) గోదావరిఖని: ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు 660 మంది ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది గత ప్రభుత్వ హయాంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు వెలువడిన నోటిఫికేషన్ ఆధారంగా మేము అందరమూ ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించడం జరిగింది దరఖాస్తుల పరిశీలన అనంతరం సంబంధిత అధికారులతో పూర్తి స్థాయి విచారణ చేపట్టి పేదలైన లబ్ధిదారులను గుర్తించడం జరిగింది కానీ వేల సంఖ్యలో దరఖాస్తులు రావడంతో లబ్ధిదారులను డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరిగింది. ఈ డ్రాప్ పద్ధతి 16-03-2023 స్థానిక జీఎం కాలనీలోని సింగరేణి %=+% 1 కమ్యూనిటీ హాల్ నందు జిల్లా కలెక్టర్ పెద్దపల్లి రామగుండం తహసిల్దార్ మరియు ఇతర సంబంధిత ప్రభుత్వాధికారులు హాజరైన దరఖాస్తుదారుల సమక్షంలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా డ్రా తీసి 660 మంది నిరుపేద లబ్ధిదారులమైన మమ్ములను ఎంపిక చేయడం జరిగింది ఈ ఎంపిక జరిగి దాదాపు ఏడాది కావస్తున్నా మాకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయకుండా కాలయాపన చేసినారు అయితే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నైనా మా 660 మంది నిరుపేద లబ్ధిదారులకు తప్పక న్యాయం జరుగుతుందని స్థానిక రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కి ఉమ్మడిగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది లబ్ధిదారులలో అయోమయం ఉండి లబ్ధిదారులు ఇద్దరు హార్ట్ ఎటాక్ తో చనిపోవడం జరిగింది.

## నేత్రదాతకు ఘనంగా నివాళులు



### నేత్రదానం చేసిన మృతుని కుటుంబానికి అభినందన పత్రం

### నేత్రదాత కుటుంబాన్ని అభినందించిన సదాశయ, లయన్స్ క్లబ్

పెద్దపల్లి జిల్లా: మార్చ్ 1 (వాయిస్ టుడే) గోదావరిఖని: కళ్యాన్ నగర్ కు చెందిన చెన్నూరి రాయమల్లు (74) అనే ప్రముఖ గడియారం వ్యాపారి ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందగా, ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు మరో ఇద్దరికి చూపును ప్రసాదించడానికి నేత్రాలను దానం చేశారు. ఈ సందర్భంగా నేత్రాదాత సంస్మరణ సభను సదాశయ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కళ్యాణ్ నగర్ లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్రదాత రాయమల్లుకు నివాళులు అర్పించారు. అనంతరం నేత్రదాత కుమారుడు మురళికి అభినందన పత్రాన్ని సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు రాజమౌళి, రాష్ట్ర ప్రతినిధులు కే.ఎస్.వాసు, చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు రాజేందర్, తానిపర్తి గోపాలరావు అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నేత్రదాత కుటుంబాన్ని అభినందించారు. ప్రతి ఒక్కరూ అపోహలు, మూఢనమ్మకాలు వీడి నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్కు వినతి



రుద్రంగి, మార్చి01, వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని, గ్రామానికి రెండు బోర్లు వేయించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రటరీ జక్కు వంశీ శుక్రవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జక్కు వంశీ మాట్లాడుతూ... మానాల గ్రామంలో త్రాగునీటి సమస్య చాలా తీవ్ర స్థాయికి చేరిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రానున్న వేసవిలో ఇబ్బందులు మరింత ఎక్కువ అయ్యే అవకాశం ఉందని, త్రాగునీటి కోసం రేందు బోర్లు కు యస్ డీఅఫ్ లేదా కలెక్టర్ నుంచి నిధులు కేటాయించి బోర్లా ను వేయించి త్రాగు నీటి కష్టాలను తీర్చాలని మానాల గ్రామ ప్రజల తరుపున ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ను కోరారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 2 మార్చి, 2024



## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం: జడ్పీటిసి నాగం కుమార్

**– చందుర్తిలో బోరు బావికి భూమి పూజ**

చందుర్తి, మార్చి03, న్యూస్ ఇండియా ప్రతినిధి: గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని చందుర్తి జెడ్పిటిసి నాగం కుమార్ అన్నారు. శుక్రవారం చందుర్తి మండలకేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆవరణంలో జడ్పి నిధులతో లక్ష 50వేల రూపాయలతో బోరు మోటర్కు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జడ్పీటిసి నాగం కుమార్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో నిధులు మంజూరు చేస్తామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా జెడ్పిటిసి తో పాటు పలువురిని ముదిరాజ్ సంఘ సభ్యులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం గౌడ్, దూది శ్రీనివాసరెడ్డి, కనుక రాజ్, మధు,పిట్టల బాబు, రవి ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డికి కాకతీయ కళాతోరణం బహూకరించిన భాస్కరాచారి

వరంగల్ 3 ఫిబ్రవరి (వాయిస్ టుడే ప్రతినిధి) గ్రేటర్ వరంగల్ నగరంలోని రంగసాయిపేటకు చెందిన హస్త కళాకారుడు అయిల భాస్కరాచారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ హైదరాబాద్ లోని వారి నివాసం లో కలిసి తను స్వయంగా తయారు చేసిన కాకతీయ కళా తోరణం తో పాటు మధ్యలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోతో కూడిన మెమొంటోను తన కుటుంబ సభ్యులు విజయ, శివాని తో కలిసి అయన కు బహుకరించాడు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భాస్కరాచారి తయారుచేసిన కళారూపాన్ని చూసి సంతోషం వ్యక్తం చేసినట్లు భాస్కరాచారి చెప్పారు. ఈ సందర్భంగా తాను ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ 40 సంవత్సరాలుగా హస్తకళలనే ఆధారంగా చేసుకొని జీవిస్తున్న తన కుటుంబానికి ఆర్థిక హార్దిక సహాయ సహకారాలు అందించాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించినట్లు భాస్కరాచారి చెప్పారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లి తగిన విధంగా సహాయ సహకారాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు భాస్కరాచారి వివరించారు. తనకు ముఖ్యమంత్రిని కలిసే అవకాశం రావడం సంతోషంగా ఉందని అలాగే మెమొంటోను కుటుంబ సభ్యులతో కలిసి బహుకరించడం మర్చిపోలేనిదని భాస్కరాచారి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. తనతో పాటు తనలాంటి హస్త కళాకారులను ముఖ్యమంత్రి ఆదుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.




## రక్తదానం ప్రాణదానంతో సమానం

తొర్రూరు, మార్చి 1 వాయిస్ టుడే : రక్తదానం ప్రాణదానంతో సమానమని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతో మంది మృతి చెందుతున్నారన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒక్కసారి రక్తదానం చేయాలని కోరారు. ఈ రక్తదాన శిబిరంలో 40 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు చెప్పారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సిరికొండ విక్రమ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ యాదవ్, సంస్థ ప్రతినిధులు పూర్ణాచారి, రమాకాంత్, చందు రెడ్డి, రాజు, ప్రవీణ్, ప్రకాష్, డాక్టర్ హితేష్, వైద్య సిబ్బంది వెంకన్న, అరుణ, వనజ, నౌసీన్, మరియ, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షునిగా దేవేందర్ రెడ్డి నియామకం




తొర్రూరు, మార్చి 1 వాయిస్ టుడే : తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తొర్రూరు లిటిల్ ఫ్లవర్ పాఠశాల కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తాజాగా హైదరాబాదులో జరిగిన ట్రస్మా రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో దేవేందర్ రెడ్డిని నియమించారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధు నియామక పత్రాన్ని అందజేశారు. దేవేందర్ రెడ్డి గతంలో ట్రస్మాలో జిల్లా కమిటీలో వివిధ హోదాల్లో పనిచేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎన్నికైన దేవేందర్ రెడ్డిని తస్మా జిల్లా అధ్యక్షుడు ముత్తినేని జయప్రకాష్, కార్యదర్శి యాకాంతం గౌడ్, కోశాధికారి వక్కంతుల అప్పారావు జిల్లా కార్యవర్గ ప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించడంలో ప్రైవేటు పాఠశాలలు ముందు వరసలో నిలుస్తున్నాయని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ, రెడ్డిలు అధికారులతో సమీక్ష సమావేశం

తొర్రూర్ / పాలకుర్తి మార్చి 1 వాయిస్ టుడే : త్వరలో జరగబోయే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై స్థానిక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో శాసనసభ్యురాలు

మామిండ్ల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ అధికారులందరూ అప్రమత్తంగా ఉండి ఎలాంటి ఆటంకాలు జరగకుండా అందుబాటులో ఉండి ఏర్పాట్లను చూసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అధికారులు ఏర్పాటు చేసిన సోమనాథుడి జాతర క్యాలెండర్ ను వారు ఆవిష్కరించారు. అంతేకాకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు పాలకుర్తి లో మునుపెన్నడూ జరగని రీతిలో మహాశివరాత్రి జాతర జరగాలని, భక్తుల దృశ్య జాతర ఏర్పాట్లను ఆలయ అధికారులతో పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




### వివాహ వేడుకల్లో పాల్గొన్న ఝాన్సీ యశస్విని రెడ్డీ లు

తొర్రూరు మండలం పరిధిలోని జగ్నకొండ వాస్తవ్యులు గోప సక్కుదంపతుల కుమార్తె వివాహ మహోత్సవంలో, మాట్లాడు గ్రామానికి చెందిన బొల్లం నాగమ్మ రాములు దంపతుల ప్రథమ పుత్రుడు సాయికుమార్ హేమలతల వివాహ మహోత్సవాల కార్యక్రమాల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇన్చార్జిల వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, బాపిరెడ్డి, తొర్రూరు మండల అధ్యక్షులు సుంచు సంతోష్, కాందాడి అచ్చిరెడ్డి, బాలకృష్ణ, కిషన్ యాదవ్, తొర్రూర్ పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ మాటేడు గ్రామ శాఖ అధ్యక్షులు నల మాస మహేష్, మహంకాళి సాయమల్లు పాల్గొన్నారు.



## జంక్షన్ లు, పార్కుల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**కలెక్టర్/బల్దియా ఇంచార్జ్ కమిషనర్ పి. ప్రావిణ్య**

**బల్దియా, కూడా ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం**

వరంగల్ 01మార్చి (వాయిస్ టుడే ప్రతినిధి) గ్రేటర్ వరంగల్ లో జంక్షన్ లు, పార్కుల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్/బల్దియా ఇంచార్జ్ కమిషనర్ పి. ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరం లో బల్దియా,కుడా ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో జీహెచ్ఎంసి డి సి ఎఫ్ కృష్ణ తో కలిసి పాల్గొని మహా నగర వ్యాప్తంగా పచ్చదనం సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఇన్చార్జి కమిషనర్ మాట్లాడుతూ నగరంలో 9 జంక్షన్ లను,2 పార్కుల పునరుద్ధరణ తో పాటు నగరం లో పచ్చదనం పెంచడానికి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఇందుకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలను (డిపిఆర్) వెంటనే సిద్ధం చేయాలని, ప్రస్తుతం హన్మకొండ బాలసముద్రం లో గల పార్క్ ను అభివృద్ధి చేసి చిల్డ్రన్స్ పార్క్ గా తీర్చిదిద్దడంతో పాటు వరంగల్ ఎం జీ ఎం ఆసుపత్రి యందు సందర్శకుల ఆహ్లాదం వాతావరణం కల్పించుటకు గ్రీనరి ఏర్పాటు చేయాలన్నారు. నగరం లో రోడ్డు కు ఇరువైపులా, సెంట్రల్ మిడియన్ లలో మొక్కలు నాటడం తో పాటు జంక్షన్ లలో థీమ్డ్ బేస్ నిర్మాణాల ఏర్పాటు చేసి నగర సుందరీకరణ కు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా సిపిఓ అజిత్ రెడ్డి బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర , హెచ్ ఓ రమేష్ ఈ ఈ లు రాజయ్య, శ్రీనివాస్ కూడా ఈ ఈ భీమ్ రావు తో పాటు స్మార్ట్ సిటీ ప్రతి నిధి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలి

**– సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వరావు**



మునగాల మార్చి 01 (వాయిస్ టుడే) గత నెల 28వ తారీఖున ఖమ్మం సూర్యాపేట జాతీయ రహదారిపై మోతె మండల కేంద్రంలో జరిగిన బస్సు ఆటో ఢీకొన్న సంఘటనలో మరణించిన కుటుంబాలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నగరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవవరం వెంకటరెడ్డి మిట్టగనపుల ముత్యాలు జె నరసింహారావు మండల కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ సైదా డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్ రైతు సంఘం మునగాల గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను బొంద పెట్టాలి...

**-కర్ణాటక, తెలంగాణలో పాపపు పాలన:**

**-క్లస్టర్ ఇంచార్జి మార్తినేని ధర్మారావు.**

**-అధికారం కోసమే సాధ్యం కాని హామీలు ప్రధాన కార్యదర్శి ప్రెమెందర్ రెడ్డి.**

**- ప్రధాని మోదీ తోనే దేశం అభివృద్ధి.**

**-బిజెపి కీ మళ్లి ఓటెయ్యండి**

**బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

వరంగల్ 01 మార్చి (వాయిస్ టుడే ప్రతినిధి ) కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్‌ను గెలిపించిన పాపానికి ఈ రెండు రాష్ట్రాల్లో సంపదను దోచి, రాహుల్ బృందం లోక్‌సభ ఎన్నికల్లో పంచి పెట్టాలని చూస్తోందని, అవినీతి పాలన సాగించిన బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలను బొంద పెట్టాలని కాకతీయ భద్రకాళి క్లస్టర్ ఇన్చార్జి దర్మరావు ధ్వజమెత్తారు. కాకతీయ భద్రకాళి క్లస్టర్ విజయ సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం వరంగల్ తూర్పు నియోజక వర్గం లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ యాత %=మా% జంక్షన్ మీదుగా శంభునిపేట సర్కిల్, నాగమయ్య గుడి, వాల్ మార్ట్, ఇసుక అడ్డా, హెడ్ పోస్టాఫీస్ వరకు కొనసాగింది. హెడ్ పోస్టీఫీస్ జంక్షన్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కార్యకర్తలు, ప్రజలను ఉద్దేశించి బిజెపి నాయకులు ప్రసంగించారు.

ఈ యాత్ర ముఖ్య అతిధిగా బిజెపి ప్రధాన కార్యదర్శి ప్రేమందర్ రెడ్డి తో పాటు క్లస్టర్ ఇంచార్జి, మాజీ శాసన సభ్యులు మార్తినేని ధర్మారావు, కాకతీయ క్లస్టర్ యాత్ర ప్రముఖ్ చాడ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రధాన కార్యదర్శి ప్రేమెందర్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నో సంవత్సరాల నుంచి పాలించిన పార్టీలు కనీసం ఈ ప్రాంతంలో డబుల్ రోడ్డు వేయలేక పోయాయన్నారు. ఎంపీ ఎన్నికల్లో బీజేపీ 400 స్థానాలు దక్కించుకోవాలన్న లక్ష్యంలో భాగంగా అన్ని వర్గాల ప్రజలు బిజెపికి ఓటు వేసి మరో సారి మోడీ ని ప్రధానిగా గెలిపించుకుందామని అయన పిలుపునిచ్చారు.

క్లస్టర్ ఇంచార్జి మార్తినేని ధర్మారావు మాట్లాడుతూ అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో సాధ్యంకాని హామీలిచ్చి ప్రజలతో కాంగ్రెస్ ఆడుకుంటున్నదని ఆరోపించారు. ఆరు గ్యారెంటీల అమలుకు రూ.2 లక్షల కోట్ల అప్పు చేయాల్సిన పరిస్థితి ఉందని, అప్పులను ఎత్తిచూపుతూ కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీల పేరిట కొందరికి లాభం చేకూర్చేందుకు అందరిపై భారం మోపుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలన్నీ పార్టీల కతీతంగా నిరుపేదలకు అందుతున్నాయన్నారు.

జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు ప్రగతి పథకాలు కావని, ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపే అప్పుల పథకాల నీ ఆరోపించారు. తెచ్చిన అప్పు పథకాలకే సరిపోతే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. ఏ ప్రాంతానికి వెల్లినా వచ్చే ఎన్నికల్లో మళ్లీ మోదీ ప్రధాని కావాలని చర్చ జరుగుతోందని తెలిపారు. 2014కు ముందు దేశ పరిస్థితి ఏ విధంగా ఉందో.. ఇప్పుడు ఏ విధంగా ఉందో ప్రజలందరికీ తెలుసన్నారు. కాంగ్రెస్ హయాంలో దేశంలో రోజుకో కుంభ కోణం జరిగేదని, మోదీ హయాంలో నీతివంతమతమైన పాలన, సమాజ అభివృద్ధి పాలన కొనసాగుతుందని అన్నారు. ఏప్రిల్ లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధానిగా మోడీని మరోసారి ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల్లో మెజారిటీ స్థానాలను బిజెపి కైవసం చేసుకుంటుందని అయన ఆశాభావం వ్యవ్యక్తం చేశారు. బిఆర్ఎస్ హయాంలో, ప్రస్తుత కాంగ్రెస్ పథకాలతో కొందరికి మాత్రమే లాభం చేకూరుతుందన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతిపక్ష పార్టీలపై విమర్శలు చేస్తున్నారే తప్ప పాలనపై దృష్టి సారించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు ఎస్సీ మోస రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, వన్నాల శ్రీరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, చిటూరి అశోక్, రాష్ట్ర పదాధికారులు, జిల్లా పదాధికారులు, జిల్లా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,బిజెపి మండల, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు, భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# మత్తులో యువతరం చిత్తు

## విద్యా సంస్థల వైఫల్యం పేరెంట్స్ నిర్లక్ష్యం

## ప్రభుత్వం కౌన్సిలింగ్ సెంటర్‌లు ఏర్పాటు చెయ్యాలి

రాయికల్(మార్చి01)వాయిస్ టుడే: యువతరం గంజాయి మత్తులో చిత్తు అవుతున్నారు, ఆరోగ్యం పాడుచేసుకోవడంతో పాటు విలువైన బంగారు భవితను నాశనం చేసుకుంటున్నారు, వివిధ విద్యా సంస్థలలో చదువుకుంటున్న వారు సైతం మత్తు కు బానిసవుతున్న ఘటనలు అనేకం పురావృతం అవుతున్నాయి, అన్ని గ్రామలలో గల శివారు అడ్డలన్నీ గంజాయి కేంద్రాలుగా మారాయి వాటి ఆనవాలు కూడ అక్కడ అక్కడ కనిపిస్తు ఉంటాయి, పేకాట ,మద్యం ,వ్యవసానాల జాబితాలోకి గంజాయి ,డ్రగ్స్ లాంటివి చేరాయి.

**విద్యా సంస్థల వైఫల్యం**

విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పవలసిన విద్యా వ్యవస్థ విద్యా కోసం విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి తేవడంతో వారు పక్కదారి పాడుతున్నారు ,విలువలతో కూడిన విద్యా బోధన ప్రస్తుత కాలంలో అవసరం ఉన్నది కానీ ర్యాంక్ ల మోజులో బట్టి పట్టి చదివే విద్య విధానం ద్వార సాగుతున్న చదువుల వలన మోడుబారి పోతున్నారు. నేటి తరానికి మానవీయ విలువలతో కూడిన విద్యా అత్యవసరం,ముఖ్యంగా విద్యార్థులు నడవడిక ,సమాజం పట్ల భద్యత గూర్చి నేర్పవలసిన అవసరం ఉంది, ఆ దిశగా విద్యా విధానంలో నైపుణ్యంతో పాటు విలువలు కూడిన విద్యా విధానలు రావాలి.

**తల్లి తండ్రుల అవగాహన నిర్లక్ష్యం**

పెంపకంలో తల్లితండ్రుల నిర్లక్ష్యం వలన యువతి యువకులు విద్యార్థులు అడ్డదారి పడుతున్నారు, మితిమీరిన గారబంతో ఎం అడిగిన ఇవ్వడం,డబ్బులు అందుబాటులో ఉంచడంతోపాటు వారు ఎం చేస్తున్నారో పట్టించుకోక పోవడంతో మత్తుకు బానిస అవుతున్నారు.

**కౌన్సిలింగ్ సెంటర్‌లు ఏర్పాటు చెయ్యాలి**

ప్రభుత్వం లేదా స్థానిక స్వచ్ఛంద్ద సంస్థలు ప్రత్యేక శ్రద్ధతో మత్తు అలవాటును పోగొట్టేందుకు శాస్త్రీయ బద్దమైన కౌన్సిలింగ్ చేపించుటకు కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటు చెయ్యాలి తద్వార గంజాయి భాదితులను గుర్తించి కౌన్సిలింగ్ చేసి మార్చాలని అట్టి దిశగా ప్రభుత్వాలు ఆలొచించాలను మేధావులు సూచిస్తున్నారు






## భద్రాచల రామ మందిరాన్ని తక్షణమే టెంపుల్ సిటీగా ప్రకటించాలి

### డాక్టర్ శంకర్ నాయక్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం: భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు చలో భద్రాచలం బిజెపి కేంద్ర ప్రభుత్వ వైఖరి నిరసన దీక్ష కార్యక్రమాఎన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ బిజెపి పార్టీ భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి వారికి చేసింది ఇసుమంతా కూడా లేదు. అటువంటి బిజెపి పార్టీ విజయ సంకల్పయాత్ర అని భద్రాచలం నుండి ప్రారంభించడం సిగ్గుచేటుగా అనిపిస్తుంది. అయోధ్య రాముడికి వేలకోట్లు ఖర్చుపెట్టి రామమందిరాన్ని నిర్మించినప్పుడు, భద్రాద్రి రామయ్య ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి వచ్చిన ఏమిటి? అయోధ్య రాముడే దేవుడా... భద్రాద్రి రామయ్య దేవుడు కాడా.. అని ప్రశ్నించారు.

BRS పార్టీ అధికారంలో ఉన్నంతకాలం భద్రాద్రి రామయ్య మాయ మాటలు మోసపూరితమైన మాటలు తో కూడిన హామీలు ఇవ్వడం తప్ప ఒక్క రూపాయి నిధులు కూడా కేటాయించలేదు, తెలంగాణలో శ్రీరాముని ఆశీస్సులతో బిఆర్ఎస్ పార్టీని ఏ విధంగా బొంద పెట్టారో , అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా శ్రీరాముని ఆశీస్సులతో బిజెపి ప్రభుత్వాన్ని బొంద పెట్టడం కూడా ఖాయం అని తెలియజేశారు.

బిజెపి పార్టీకి చిత్తశుద్ధి ఉంటే భద్రాచలన్ని వెంటనే టెంపుల్ సిటీగా ప్రకటించాలి.

భద్రాచలం 2000 కోట్లతో అభివృద్ధి చేయాలి. సెంట్రల్ రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలి. నాలుగు రాష్ట్రాల సరిహద్దుగా ఉన్న భద్రాచలంలో తిరుపతిలో మాదిరిగా SVIMS మాదిరిగా భద్రాచలంలో కూడా AIIMS ఏర్పాటు చేయాలి అని తెలియజేశారు. నిజాయితీకి నిలువెత్తు రూపం రామయ్యకు అండగా నిలిచిన నాయకుడు లిపొదేం వీరయలి కు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు... భద్రాద్రి అభివృద్ధి దొంగ మాటలు చెప్పే బిజెపి బీఆర్ఎస్ పార్టీలతో కాదు నికార్సైన కాంగ్రెస్ నాయకుడు వీరన్న మంత్రి అయితే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తరుణ్ మిత్ర జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, పసుపులేటి వీరబాబు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి, యువ నాయకుడు సిరాజ్ , టిజె శివ, కాంట్రాక్టర్ సత్యనారాయణ, సత్తిరెడ్డి , కాంగ్రెస్ నాయకుడు దాసరి సాంబ, తదితర సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో ఆరు జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్ 2024 పోటీలు

### సిటీ స్టైల్ జిమ్ వారి ఆధ్వర్యంలో నిర్వహణ

వాయిస్ టుడే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం: పట్టణంలోని భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు గల సిటీ స్టైల్ జిమ్ నిర్వాహకుడు జివి రామిరెడ్డి ఆధ్వర్యంలో..... 6 జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్ పోటీలు 03-03-2024 న భద్రాచలం చర్ల రోడ్డు నందుగల అభ్యుదయ భవన్లో నిర్వహించనున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ పోటీలలో పురుషుల విభాగాలు, మహిళల విభాగాలు, మాస్టర్స్ విభాగాలు ఉన్నాయని, పోటీలలో పాల్గొన్న ప్రతి క్రీడాకారునికి, టిఫిన్ మరియు, మధ్యాహ్నం ఉచిత భోజనం సదుపాయం కలదు అని నిర్వాహకులు తెలిపారుఅదేవిధంగా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు, మెరిట్ సర్టిఫికెట్ తో పాటు, మెమొంటలు కూడా అందజేయబడును అని తెలిపారు. కావున ఆసక్తి కలిగిన ప్రతి క్రీడాకారుడు ఉదయం 8.00 గంటల నుంచి 9.00 గంటల వరకు జరిగే బాడీ వేయింగ్ కార్యక్రమానికి వచ్చి తమ బాడీ వెయిట్ ని ఇచ్చి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు... మరిన్ని వివరముల కొరకు 9966588688 నెంబర్ను సంప్రదించగలరు.

## సీతాఫలం వెంకట సత్యవతికి 15,00,000 ఎక్స్ గ్రేషియా



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి1) సీతాలం సత్యకృష్ణ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లోని కార్పోరేట్ యస్ & పిసి విభాగములో ప్రైవేట్ సెక్యూరిటీ గా విధులు నిర్వహిస్తూ, కోవిడ్ తో 08.08.2020 నాడు మృతి చెందడం జరిగినది. దానికి సంబందించిన కోవిడ్ ఎక్స్ గ్రేషియా రూ. 15,00,000/- ల చెక్ ను సీతాలం సత్యకృష్ణ భార్య సీతాలం వెంకట సత్యవతి, తల్లి పార్వతి, కుమారుడు సత్య నాగ యశ్వంత్, మరియు కూతురు సత్య సాయిశ్రీ కు బి. ఆర్. దీక్షితులు, జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) చేతుల మీదుగా అందించడం జరిగినది. బి. ఆర్. దీక్షితులు, జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) మాట్లాడుతూ, సీతాలం సత్యకృష్ణ కుటుంబ సహాయార్థం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ అందజేసిన రూ. 15,00,000/- లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమములో జె. వేణుమాధవ్, ఎస్వోటూ జి.యం.(సెక్యూరిటీ), యం.డి. జాకీర్ హుస్సేన్, ఏరియా సెక్యూరిటీ అధికారి,యన్.వి.రమణ, జూనియర్ ఇన్స్ పెక్టర్, యూనియన్ ప్రతినిధులు రమణ మూర్తి, త్యాగరాజన్, పీతాంబరం, సోమిరెడ్డి, ప్రభాకర్ మరియు కార్పోరేట్ సెక్యూరిటీ సిబ్బంది, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బ్యాంక్ హెడ్ క్యాషియర్ చిట్టూరి నాగరాజు కి ఘనంగా వీడ్కోలు

**నాగరాజు శేష జీవితం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి**

**అర్.యం శ్రీనివాస రామారావు**

**నాగరాజు సేవలు మరువలేనివి**

**బ్యాంక్ మేనేజర్ జగన్**

**చిట్టూరి నాగరాజు ఘనంగా సన్మానించిన:బ్యాంక్ సిబ్బంది**




(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చ్1) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ యస్.బి.ఐ బ్యాంక్ హెడ్ క్యాషియర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న చీట్టూరి నాగరాజు ఈ రోజు పదవి విరమణ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ బాదావత్ జగన్అధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించరు ఇట్టి కార్యక్రమములో ముఖ్య అతిథిగా కొత్తగూడెం జిల్లా రీజనల్ మేనేజర్ శ్రీనివాస రామారావు పాల్గొన్నారు అనంతరం బ్యాంక్ సిబ్బంది తో కలిసి నాగరాజు నీ ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు ఈ కార్యక్రమములో శ్రీనివాస రామారావు జగన్ మాట్లాడుతూ నాగరాజు తన యొక్క ముప్పై ఏనిమిది సంవత్సరాలు తన ఉద్యోగ రీత్యా తన యొక్క బాధ్యతను సక్రమముగా నిర్వర్తించి అందరితో శబాష్ అనిపించుకున్నారు ఒక బ్యాంక్ లో క్యాషియర్ గా బాధ్యతలు నిర్వహించాలంటే ఏకాగ్రత ముఖ్యం,తను చేసే పని తప్ప వేరే ఏమి ఆలోచించకుండా చేయాలి చెక్కులు మరియు పత్రాలపై సంతకాలు ధ్రువీకరించడంలో,కస్టమర్లకు మద్దతు అందించడం,రోజు వారి నగదు ప్రవాహాన్ని నిర్వహించడం మరియు రికార్డ్ చేయడం,అనుమానస్పద లావాదేవీల గురించి వినియోగదారులకు తెలియజేయడం చెక్కులు,చెల్లింపు ఆర్డర్లు మరియు డిమాండ్ డ్రాఫ్ట్ లు జారీచేయడం ఇల అనేక బాధ్యతలు ఉంటాయి వీటిలో మన నాగరాజు మంచి దిట్ట,వృత్తి పరంగా చాలా క్రమశిక్షణ కలిగిన వ్యక్తి నాగరాజు అతని సేవలు మరువలేనివి నాగరాజు పదవి విరమణ చాలా బాధాకరం వృత్తి పరంగా చాలా అలిసిపోయిన తను మనసు సంతోషంగా ఉండాలని,వారి శేష జీవితం సుఖ సంతోషాలతో ఆయువు ఆరోగ్యాలతో నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని అర్.యం. శ్రీనివాస రామారావు మేనేజర్ జగన్ తెలిపారు కార్యక్రమములో నాగరాజు మాట్లాడుతూ తన యొక్క అనుభవాన్ని అందరితో పంచుకున్నారు. ఈ కార్యక్రమములో చీఫ్ మేనేజర్ వడ్డే ఆంజనేయ రమేష్ కుమార్,హెచ్.అర్ మేనేజర్ రవి డిప్యుటి మేనేజర్ కృష్ణ మూర్తి,అసిస్టెంట్ మేనేజర్ రాకేష్,క్యాషియర్ సాయి లక్ష్మీ, సాయి కృష్ణ,క్లార్క్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ

మందమర్రి మార్చి 1 (వాయిస్ టుడే) మందమర్రి పట్టణంలోని బాయ్స్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పెన్నులు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాప అధ్యక్షుడు షేక్ అజీముద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షలు దృష్టిలో ఉంచుకొని తమవంతుగా సహాయం చేసినట్టు ఇంకా దాతలు ఎవరైనా సరే సహాయం చేయాలని ఉంటే మా సొసైటీ కి సమాచారం ఇవ్వాలని సూచించారు. భవిష్యత్తులో సేవ కార్యక్రమాలకు ముందుంటామని అన్నారు . ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నదిపాట రాజు, జిల్లా కార్యదర్శి గాండ్లసంజీవ్, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు ఒరం కవి రాజు, ఎండి జావిద్ పాషా, మామిడి అజయ్ చరణ్ పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### బిజెఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి 1-3-2024: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, రాబోయే అసెంబ్లీ సమావేశాలలో జర్నలిస్టుల సమస్యలపై బిజెపి తరపున పోరాటం చేస్తామని బిజె ఎల్పీ నేత నిర్మల్ నియోజకవర్గ శాసనసభ సభ్యుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం టియుడబ్ల్యూజె ఐజేయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శు కొండూరి రవీందర్, వెంక భూమయ్య ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బిజె ఎల్పీ నేతగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ యోగేష్ శర్మ, జిల్లాఉపాధ్యక్షులు రాచమల్ల రాజశేఖర్, గుమ్ముల అశోక్, దాసరి వేణుగోపాల్, మనోజ్, జిల్లా సహ కార్యదర్శిని పోశెట్టి, కార్యవర్గ సభ్యులు రవి కుమార్, ప్రసాద్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



## చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి : నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండల్ గొల్లమడ గ్రామంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామంలో కాలువలు అభివృద్ధికై సిసి రోడ్ల డ్రైనేజీ ల కోసం భూమి పూజ చేశారు అనంతరం ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలుపొందాలని ఐదేళ్లపాటు నియోజకవర్గాన్ని ధనవంతుగా ప్రజా సంక్షేమం అభివృద్ధికి పాటుపడి రుణం తీర్చుకుంటానని పేర్కొన్నారు కార్యక్రమంలో ఎంపీపీలు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు ప్రభుత్వ అధికారులు బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రధానీ సభను విజయవంతం చేయాలని కోరిన బిజెపి నాయకులు



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి : ముధోల్ నియోజకవర్గం లోని లోకేశ్వర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో నాలుగో తారీఖున భారత ప్రధానీ నరేంద్రమోదీ అదిలాబాద్ సభకు ను విజయవంతం చేయాలని. మండల అధ్యక్షుడు జయసాగర్ రావు అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్ కోరారు భారీ బహిరంగ సభను సంబంధించిన ఏర్పాట్లు బస్సుల కేటాయింపు జన సమీకరణ కుదిశ నిర్దేశం చేయడం జరిగింది.మండలంలోని అన్ని గ్రామాల కార్యకర్తలు మహిళలు మండల ప్రజలు భారీ స్థాయిలో సభకు వచ్చే విధంగా ప్రణాళికను ఏర్పాటు చేశారు ఈనెల మూడో తారీఖున భారీ బహిరంగ సభ సంబంధించి బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొనాలని తెలిపారు లోకేశ్వర్ మండలానికి నూతనంగా ఎన్నికైన లక్కంపల్లి జయ సాగర్ రావు కు మండల కార్యవర్గ సభ్యులు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సాయినాథ్ పాటిల్ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాపాలన సేవా కేంద్రాలను సత్వరమే నెలకొల్పాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి

సూర్యాపేట ,మార్చి 1(వాయిస్ టుడే ప్రతినిధి) పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశం వివిధ వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం కింద అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా కృషి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి కలెక్టర్లకు సూచించారు. మహాలక్ష్మి, గృహాజ్యోతి పథకాల ద్వారా అర్హత కలిగిన వారందరు ప్రయోజనం పొందేలా అన్ని ఎంపీడీఓ కార్యాలయాలు, మున్సిపల్ వార్డు ఆఫీసులలో సత్వరమే ప్రజాపాలన సేవా కేంద్రాలను నెలకొల్పాలని ఆదేశించారు. రాష్ట్ర డీ.జీ.పీ రవిగుప్తాతో కలిసి శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, సీ.పీలు, ఎస్పీలతో సి.ఎస్ సమీక్ష నిర్వహించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా దరఖాస్తులు చేసుకోలేకపోయిన అర్హులైన వారితో పాటు, దరఖాస్తులలో సరైన వివరాలు నమోదు చేయని వారి కోసం ప్రజాపాలన సేవా కేంద్రాలను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని సూచించారు. కొత్తగా ఏర్పాటైన పలు మండలాలలో ఎంపిడిఓ కార్యాలయాలు లేనందున, అలాంటిచోట తహశీల్ ఆఫీసులలో ప్రజాపాలన సేవా కేంద్రాలను అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కేంద్రాలు శాశ్వత ప్రాతిపదికన పనిచేసే అవకాశాలు ఉన్నందున, ఇంటర్నెట్ సదుపాయంతో కూడిన కంప్యూటర్ ఏర్పాటు చేస్తూ, డేటా ఎంట్రీ ఆపరేటర్ ను నియమించాలని




అన్నారు. వచ్చే సోమవారం నాటికి అన్ని చోట్ల సేవా కేంద్రాలు అందుబాటులోకి వచ్చి పనితీరు ప్రారంభం కావాలని స్పష్టమైన గడువు విధించారు. కార్యాలయాల పని దినాలలో ప్రతి రోజు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సేవ కేంద్రాలు తెరిచి ఉంచాలన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకోలేకపోయిన వారి కోసం కొత్తగా దరఖాస్తులు చేసుకునేందుకు వీలుగా అభయహస్తం దరఖాస్తు ఫారాలను ప్రజాపాలన సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచాలన్నారు. అదేవిధంగా సరైన రీతిలో వివరాలను పొందుపర్చలేకపోయిన దరఖాస్తుదారుల వివరాలను సరిచేస్తూ ఆన్లైన్లో అప్ డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని సీ.ఎస్ సూచించారు. ముఖ్యంగా వంట గ్యాస్ ఏజెన్సీ పేరు, వినియోగదారుడి నెంబరు, రేషన్ కార్డు వివరాలు, మొబైల్ నెంబరు తదితర వాటిని సరిచేస్తూ ఆన్లైన్లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### టెన్త్, ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

కాగా, ప్రస్తుతం కొనసాగుతున్న ఇంటర్మీడియట్ తో పాటు, త్వరలో ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ఏ చిన్న తప్పిదాలు, అవాంఛనీయ ఘటనలకు సైతం తావులేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్లను అనుమతించకూడదని, కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, అక్రమాలకు ఆస్కారం కల్పించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణ తీరును అనునిత్యం సమీక్షిస్తూ, పరీక్షలు ముగిసేంత వరకు ఎంతో జాగరూకతతో వ్యవహరించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, కాపీయింగ్ జరిగేందుకు అవకాశం ఉన్న సెంటర్ల వద్ద అదనపు సిబ్బందిని నియమించాలని పోలీస్ కమిషనర్లు, ఎస్పీలకు సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ఎస్ వెంకట్రావు, ట్రైన్ ఎస్పి రాజేష్ మీనా, జడ్పీ సీఈవో అప్పారావు, డిఎస్పి రవికుమార్ , డిఐఈఓ శంకరయ్య, డిపిఓ సురేష్ కుమార్,డిటిడిఓ శంకరయ్య, మున్సిపల్ కమిషనర్లు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# నియోజక వర్గ స్థాయి సంతు సేవాలాల్ జయంతి వేడుకలు

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి1) శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండలం బోరింగ్ తండా గ్రామం నందు ఘనంగా నిర్వహించడ మైనది . ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన కొత్తగూడెం నియోజక వర్గ సభ్యులు కూనంనేని సాంబశివ రావు బంజారా సంప్రదాయ వస్త్ర ధారణలో పెద్ద యెత్తున తనకు ఆహ్వానం పలికిన సభికులను ఉద్దేశించి మాట్లాడుతూ జాతి ఉద్ధరణ కోసం కృషి చేసిన మహనీయులను గుర్తు చేసుకోవడం , ఈ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించుకోవడం సంతోషదాయకము అని అన్నారు . అట్టి మహనీయుల అడుగు జాడలలో నడవడం , వారి ఆశయాలను సాధించడం వారికి మనమిచ్చే నిజమయిన నివాళి అన్నారు. ఈ సందర్భంగా స్థానికుల కోరిక మేరకు జిల్లా కేంద్రం లో బంజారా భవన్ నిర్మాణానికి 15 లక్షలు , గిరిజన భవన్ నిర్మాణానికి స్థలము , 15 లక్షలు కేటాయిస్తున్నట్లు హాజరైన గిరిజనుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు . అదే విధంగా తన విజయంలో కీలక పాత్ర పోషించిన గిరిజనులను తాను ఎన్నటికీ మర్చిపోలేను అని తెలిపారు. ఈ కార్యక్రమం లో (5) మండలాల తహశీల్దార్లు , ఎంపిడిఓ లు , నియోజక వర్గ ప్రజాప్రతినిధులు , వివిధ ఉద్యోగ , ఉపాధ్యాయ గిరిజన సంఘాల నాయకులు , బంజారా సంఘాల పెద్దలు , ప్రతినిధులు, గ్రామస్థులు , పాల్గొన్నారు.

# ఉదండాపూర్ ప్రాజెక్టు 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి శూన్యం

## సిడబ్ల్యుసి చల్లా వంశీ చందర్ రెడ్డి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మార్చ్ 1: జడ్చర్ల మండలంలోనీ ఉదండాపూర్ ప్రాజెక్టును సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి ,పార్లమెంట్ ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి , విర్లపల్లి శంకర్ , వాకిటి శ్రీహరి , యెన్నం శ్రీనివాసరెడ్డి , జనంపల్లి అనిరుధ్ రెడ్డి , సందర్శించారు.సి డబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు వంశి రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రాజెక్టుల పేరుమీద వందల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. గత ఎలక్షన్లో ప్రాజెక్ట్ లన్ని 80% పూర్తయి అని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ , తీరా చూస్తే 30% ప్రాజెక్టులను పూర్తి చేశారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ.ప్రాజెక్టు నిర్మాణాల్లో అవకతవకాలు చేస్తూ రాష్ట్ర ఖజానాను పూర్తిగా నిర్వీర్యం చేశారని అన్నారు. 32 వేల కోట్లతో ప్రాజెక్ట్ సంక్షన్ అయ్యింది.మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆంధ్ర కాంట్రాక్ట్ కు రేటు పెంచాడు. కానీ రైతులకు మాత్రం పరిహారం పెంచలేదని అన్నారు. ప్రాజెక్టు పూర్తి చేయడంలో విఫలమైన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం పేరిట వందల కోట్లు సంపాదించుకున్నారని అన్నారు.మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రాజెక్టులన్ని పూర్తయ్యే దిశగా సహచర పార్లమెంట్ ఎమ్మెల్యేలు అంతా కలిసి పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

హైదరాబాద్ : ప్రస్తుతం జరుగుతున్నఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణలో అవకతవకలకు పాల్పడితే వారు ఎంత పెద్ద స్థాయిలో ఉన్నా కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హెచ్చరించారు. ఇంటర్ , టెన్త్ పరీక్షల నిర్వహణ, ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటు పై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, ఎస్.పి లతో నేడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డీజీపీ రవీ గుప్తా, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు బుర్రా వెంకటేశం, ఎస్.ఏ.ఎం.రిజ్వి, నదీమ్ అహ్మద్ తదితర ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్. శాంతి కుమారి మాట్లాడుతూ, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ తో



చెలగాటం ఆడే ఏవిధమైన చర్యలను సహించేది లేదని స్పష్టం చేశారు. కామారెడ్డి జిల్లాలో ఇంటర్ పరీక్షా పేపర్ లీకేజీకై ప్రయత్నించిన పలువురు అధ్యాపకులు, సిబ్బందిని గుర్తించి వారిని అరెస్టు చేయడమే కాకుండా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఇంటర్ పరీక్షలలో మొదటి, రెండవ సంవత్సరాలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1521 పరీక్ష కేంద్రాలలో సుమారు 9,80,000 మంది విద్యార్థులు హాజరవుతున్నారని చెప్పారు. ఈ పరీక్షా కేంద్రాల లోనికి ఉన్నతాధికారులతో సహా ఏ ఉద్యోగి కూడా సెల్ ఫోన్ లను తీసుకెళ్లడం నిషేదించినట్టు స్పష్టం చేశారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్రంలో అన్ని రకాల పరీక్షలను సజావుగా, పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యమని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు ప్రణాళికా బద్దంగా పనిచేయాలని సూచించారు. ప్రతీ రోజు పరీక్షల పూర్తి అయిన అనంతరం జిల్లాలోని సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని, పరీక్షల నిర్వహణపై సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలపై వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

# సాలిగాంలో గన్ ఫైరింగ్ కేసును చేదించిన పోలీసులు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 01 2024(వాయిస్ టుడే) : నిందితుడిని రిమాండ్ కు తరలింపు కేసును త్వరగా ఛేదించిన పోలీసులను అభినందించిన ఉన్నతాధికారులు. మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలంలోని సాలిగాం గ్రామం లో గొలేటి శంకర్ కుటుంబంను బెదిరించి గన్ తో ఫైర్ చేసిన నిందితులను శుక్రవారం అదుపులోకి తీసుకొని కేసును చేదించిన పోలీసులు. వివరాల్లోకి వెళితే గొలేటి శంకర్-లక్ష్మి దంపతులకు ఇద్దరు కుమార్తెలు వారిలో పెద్ద కుమార్తె అయిన బేబీ ని బెల్లంపల్లి మండలంలోని మాలగురిజాల కు చెందిన గోమాస నరేందర్ అనే వ్యక్తి తో 2016 లో వివాహం జరిపించారు.అయితే వివాహం అయినప్పటి నుండి నరేందర్ తన భార్యని, అత్త, మామలను ఆస్తి అదనపు కట్నం కోసం వేధించేవాడు.అయితే ఇది ఇలా ఉండగా ఫిబ్రవరి 27 న రాత్రి నరేందర్ తన దగ్గర ఉన్న పిస్టల్ తో సాలిగాం లోని తన మామ ఇంటికి వచ్చి తన అత్తా, మామలను చంపుతా అని బెదిరించుకుంటూ ఇంటి ముందు పిస్టల్ తో రెండు రౌండ్ల కాల్పులు జరిపి తిరిగి నరేందర్ తన స్నేహితుడు మహేష్ తో కలిసి తన ఇంటికి బయలుదేరారు.ఇట్టి సంఘటన పై గొలేటి



శంకర్ తేదీ ఫిబ్రవరి 28 న ఇచ్చిన ఫిర్యాదు పై కన్నేపల్లి పోలీస్ వారు కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు ప్రారంభించారు. వెంటనే మంచిర్యాల్ డీసీపీ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి ఆధ్వర్యంలో ఒక టీమ్ నీ ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానంనీ వినియోగించి నేరస్థుడు ఐన గోమాస నరేందర్ ను పట్టుకొని విచారించగా అతను గత కొన్ని సంవత్సరాలుగా కరీంనగర్ లోని పేపర్ ప్లేట్ కంపనీ నందు పని చేసుకుంటూ కరీంనగర్ నగునూర్ లో తన భార్య పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నాడని అతనికి నెలకు 25,000 రూపాయల జీతం వస్తుందని భార్య బేబీ స్టాఫ్ నర్స్ గా ప్రతిమ హాస్పిటల్ లో పని చేసేదని కూతురు పుట్టిన తరువాత అతని భార్య ఉద్యోగం మానివేయడంతో తన జల్సాలకు మనీ సరిపోక ఆర్థిక ఇబ్బందులు ఎదురవ్వగా అతని పెళ్ళిలో తన మామ తనకు 10,00,000 రూపాయలు ఇస్తా అని చెప్పి ఇవ్వకపోగా తను తన భార్యను మరియు అత్తా,మామలని వేధించేవాడని సుమారు సంవత్సరం క్రితం రాత్రి సమయంలో అత్తా, మామలను చంపుతానని శాలిగాంకి వెళ్లగా అక్కడ ఊరి వాళ్ళు కలిసి అతన్ని కొట్టారని మనుసులో పెట్టుకొని ఎలాగైనా వారి అత్తా,మామలను చంపాలని ఉద్దేశ్యం తో బీహార్లో తుపాకులు విరివిగా దొరుకుతాయని తెలుసుకొని ఆరు నెలల క్రితం కరీంనగర్ లో అతని తో పాటు పని చేస్తున్న బీహార్ కి చెందిన రవిందర్ పెళ్లికి పోయినప్పుడు అక్కడ పిస్టల్ కొనుక్కొని తేదీ 26.02.2024 న కరీంనగర్ నుండి బయలుదేరి 27.02.2024 నాడు తన స్నేహితుడు ఐన కోడి మహేష్ ను మాలగురిజాల లో తన బైక్ ఎక్కించుకొని సాలిగాం కి వెళ్లి అక్కడ తన వెంట తెచ్చుకున్న ఆయుధంతో తన అతామామలని బెదిరించగా వారు ఇంటిలోకి వెళ్లి తలుపులు వేసుకొనగా తన దగ్గర ఉన్న ఆయుధం తో రెండు రౌండ్లు కాల్చి వారు బయటకి రాకపోయేసరికి అక్కడ నుండి అతను కరీంనగర్ కి వచ్చానన్నారు. పోలీస్ వారు అత్యంత చాకచక్యంగా నిందితుడిని పట్టుకొని శుక్రవారం రిమాండ్ కు తరలించడం జరుగుతుందన్నారు.



# బీజేపీ పార్టీ దళితులను 100 సంవత్సరాలు వెనుకకు తీసుకువెళ్ళింది

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 01 2024 (వాయిస్ టుడే) : ఏబీసీడీ వర్గీకరణ పేరుతో బీజేపీ పార్టీ దళితులని మోసం చేస్తుంది మాలమహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలో మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి కాసర్ల యాదగిరి ఆధ్వర్యంలో ముఖ్య అతిథి జాతీయ అధ్యక్షుడు డా పసుల రాంమూర్తి, రాష్ట్ర అధ్యక్షుడు జూపాక సుధీర్ మాట్లాడుతూ బిజెపి పార్టీ ఎస్సీ వర్గీకరణ పేరుతో మాదిగ సోదరులను బిజెపి పార్టీలో చేర్పించుకుంటూ మాదిగ సోదరులను బిజెపి పార్టీ మోసం చేస్తుంది అన్నారు భారతదేశంలో ఇప్పటివరకు ఏ పార్టీ కూడా ఇంతగా కులగజ్జి రాజకీయాలు చేయలేదు బిజెపి పార్టీ అధికార దాహం కోసం ఎంతకైనా తెగిస్తుంది అని అర్థమవుతుంది అని తెలిపారు. భారతదేశంలోని ప్రజలను మతం మత్తుతో వందేళ్లు వెనూకకు నేడుతున్న విషయాన్ని గుర్తుంచుకోవాలని మండిపడ్డారు ఎస్ సి వర్గీకరణ చేస్తామని మాదిగ లను పార్టీలో చేర్చు కోవడం బావ్యం కాదు అన్నారు ముఖ్యంగా దళితుల 100 సంవత్సరాలు వెనుకకు నెట్టే కుట్ర జరుగుతుంది కాబట్టి దళిత సోదరులు ఎవరైనా బిజెపి పార్టీలో చేరవద్దు బిజెపి పార్టీలో ఉంటే బయటికి రండి అని పిలుపునిస్తున్నాం. బిజెపి పార్టీ ఎస్సీ వర్గీకరణకు మద్దతు అని తెలిపిన మాలలు ఎందుకు ప్రశ్నిస్తాలేరని ఆవేదన చెందారు బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఎస్ సి వర్గీకరణ కు అనుకూలం కాదు అని వారం రోజుల్లో పత్రిక ముఖంగా తెలుపకుంటే బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు తర్వాత జిల్లా భారతీయ జనతా పార్టీ ఆఫీసు ముట్టడిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు ముత్తమాల పుల్లయ్య, జాతీయ కార్యదర్శి కాసర్ల యాదగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సబ్బాని రాజనర్సు, రాష్ట్ర కార్యదర్శి సుధమల వెంకటి కుమార్, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ఎరుకల శ్రీనివాస్, పట్టణ మహిళా కార్యదర్శి కొప్పుల రవళి, విజ్జగిరి శివ, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు..

# పోచమ్మ ఆలయ ప్రాంగణంలో ఒగ్గు కథ

## భక్తులను ఆకట్టుకున్న కళాకారులు

## రాత్రి అంతా కూడా కథను వీక్షించిన భక్తులు

ధర్మపురి : మార్చి 01 (వాయిస్ టుడే) జగిత్యాల జిల్లాలోని బుగ్గారం పట్టణ కేంద్రంలో గల స్థానిక శ్రీ ముత్యాల పోచమ్మ - నల్ల పోచమ్మ ఆలయాల కమిటీ అధ్వర్యంలో జాతర ఉత్సవాల సందర్భంగా గురువారం రాత్రి ఆలయ ప్రాంగణంలో ఒగ్గు కథ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఒగ్గు కళాకారులు తమదైన శైలిలో కళా ప్రదర్శన నిర్వహించి భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నారు. గొల్లపల్లి మండలం లోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన శ్రీ మల్లిఖార్జున స్వామి ఒగ్గు కళా బృందం వారిచే నిర్వహించిన ఈ ఒగ్గు కథ



రాత్రి 8-30 గంటలకు ప్రారంభమై శుక్రవారం తెల్లవారే దాకా ఘనంగా కోనసాగింది. కళా బృందం నిర్వాహకులు దీకోండ బాపన్న, దీకోండ కుమార స్వామి, దీకోండ రాము, వీరు కుమార్, కచ్చు మల్లేశం, వీరు రవి, సాయిల్ల రాకేష్ తదితరులు పలు వేశధారణలతో ఒగ్గు కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారుడు బాపన్న మాట్లాడుతూ.. ప్రాచీన కలలు అంతరించి పోతున్న నేటి తరుణంలో కూడా ఒగ్గు కలను గుర్తించి ఈ కళా ప్రదర్శన నిర్వహింప జేసిన బుగ్గారం పోచమ్మ ఆలయాల కమిటీకి, గ్రామ ప్రజలకు వారు ఘనంగా కృతజ్ఞతలు తెలిపారు. ఒగ్గు కథ వీక్షించడానికి రాత్రి పూట కూడా స్వచ్ఛందంగా తరలి వచ్చిన భక్తులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కళా నైపణ్య మాటలతో ఆకట్టుకోన్నారు. ముత్యాల పోచమ్మ - నల్ల పోచమ్మ ఆలయాల ఎదుట జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయాల కమిటీ చైర్మన్ మసర్తి నర్సయ్య, కమిటీ కార్యవర్గం, గ్రామ ప్రముఖులు, భక్తులు, గ్రామ ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# యజమానులపై చర్యలు తీసుకుంటాం: చైర్ పర్సన్ శ్వేత

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 01 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి పట్టణంలోని 16వ వార్డులో ఉన్న ముస్లిం మైనారిటీ పాఠశాల వలన బస్తీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత ఆగ్రహించారు. పాఠశాల వలన స్థానిక మురికి కాలువలు నిండిపోయి దుర్గంధం వెదజల్లుతుందని కాలనీవాసుల ఫిర్యాదు మేరకు నేడు బస్తీని సందర్శించి పాఠశాలకు సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు.



# ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 01 2024 (వాయిస్ టుడే) : శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలోని SC కమ్యూనిటీ హాల్లో మాదిగ హక్కుల దండోరా పట్టణ అధ్యక్షులు ఎనగందుల శివాజీ, పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లేపల్లి నవీన్ అధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు హజరు అయిన సంధ్బంగా ఆయన మాట్లాడుతు 2000 సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఎస్సీ వర్గీకరణ వల్ల ఇరవై రెండు వేల ఉద్యోగాలు మాదిగలకు, ఎస్సీ ఉపకులాలకు దక్కాయి. మాదిగల ఎదుగుదలను ఓర్వలేని కొద్ది మంది స్వార్థపరులు సాంకేతిక కారణాల సాకు చూపి సుప్రీం కోర్టు ను ఆశ్రయించారు. ఎస్సి వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు, పార్లమెంటు ద్వారా వర్గీకరణ చేసుకొండి అని సూచన ఇస్తూ 2004 నవంబర్ లో సుప్రీం కోర్టు వర్గీకరణ ఆర్డినెన్స్ ను రద్దు చేసింది. వర్గీకరణ రద్దయిన తర్వాత దండోరా ఉద్యమ ఒత్తిడి వల్ల రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చెస్తామని మాట ఇచ్చి 2004 డిసెంబరు లో అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసి కెంద్రానికి పంపించామన్నారు.



# రోజుకు 2.35 లక్షల బొగ్గు ఉత్పత్తి రవాణా జరపాలి

### సింగరేణి సంస్థ ఎండి చైర్మన్ ఎన్ బలరాం

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి1) ఈ మాసాంతానికి వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 700 లక్షల టన్నులను అధిగమించాలి. అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్. బలరాం సమీక్ష మూడేళ్ల తర్వాత ఏరియాల జీఎం లతో ప్రత్యక్ష సమావేశం ఈ ఆర్థిక సంవత్సరంలో చివరి నెల అయిన మార్చిలో రోజుకు కనీసం 2.35 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, అదే పరిమాణంలో బొగ్గు రవాణా జరపాలని ,తద్వారా ఈ మాసాంతానికి 700 లక్షల టన్నుల వార్షిక లక్ష్యాన్ని అధిగమించాలని సంస్థ చైర్మన్ మరియు ఎం డి ఎన్. బలరాం కోరారు.

శుక్రవారం నాడు హైదరాబాద్ సింగరేణి భవన్లో ఆయన సంస్థ డైరెక్టర్లు,అన్ని ఏరియాల జనరల్ మేనేజర్ల తో ఉత్పత్తిపై ప్రత్యేక సమీక్ష ను నిర్వహించారు. కరోనా కారణంగా గత మూడేళ్లుగా కేవలం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహిస్తున్న ఈ సమీక్ష సమావేశాలను, ఈసారి కొత్త చైర్మన్ ఆధ్వర్యం లో ఏరియా జీఎం లను హైదరాబాద్ కు పిలిపించి ప్రత్యక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమావేశంలో ఆయన ప్రతి ఏరియా జనరల్ మేనేజర్ తో సునిశిత సమీక్షను నిర్వహించారు. ఆ ఏరియాలో లక్ష్యాల సాధనకు గల ఇబ్బందులను డైరెక్టర్ల సమక్షంలో చర్చించి తక్షణ పరిష్కార మార్గాలు సూచించారు. ఈ ఏడాదికి నిర్దేశించుకున్న 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని , రవాణాను సాధించడానికి ప్రతి ఏరియా జిఎం తన కింది అధికారుల తొను,ఓవర్ బర్డెన్ యజమానులతో సమీక్షిస్తూ, సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆర్థిక సంవత్సరంలోఇది చివరి నెల అయినందువల్ల ప్రతిరోజు ప్రతి షిఫ్ట్ ఎంతో విలువైందని ఆయన పేర్కొన్నారు.తాను, సంస్థ డైరెక్టర్లు ఎప్పుడు అందుబాటులో ఉంటామని , బొగ్గు ఉత్పత్తి రవాణాకు సంబంధించి ఎటువంటి ఆటంకాలు,అవాంతరాలు లేకుండా సాఫీగా సాగేలా చూడాలని కోరారు. మొత్తం 12 ఏరియాల్లో మణుగూరు, కొత్తగూడెం, ఇల్లెందు ,బెల్లంపల్లి ఏరియాలు లక్ష్యాలు అధిగమించి ముందుకు పోవడంపై ఆయన అభినందనలు తెలియజేస్తూ ఇతర ఏరియాలు కూడా తమ వంతు కృషి చేసి వార్షిక లక్ష్యాలు సాధించాలని పిలుపునిచ్చారు.

#### గత యేడాదికన్నా భేష్!!!

గత ఏడాది ఇదే కాలంతో పోల్చి చూసినట్లయితే సింగరేణి సంస్థ చాలా మెరుగైనవృద్ధిని కనపరిచిందన్నారు. గత ఆర్థిక సంవత్సరం ఇదే సమయానికి 601 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయగా ఈ ఏడాది 4.3 శాతం వృద్ధితో ఫిబ్రవరి చివరి నాటికి 627 లక్షల టన్నుల ఉత్పత్తి చేశామని, అలాగే గత ఆర్థిక సంవత్సరం 600 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపగా ఈ ఆర్థిక సంవత్సరంలో 5 శాతం వృద్ధితో ఇప్పటివరకు 631 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిపామన్నారు. ఓవర్ బర్డెన్ తొలగింపులో గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలానికి 371 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించగా ఈ ఆర్థిక సంవత్సరం ఫిబ్రవరి చివరి నాటికి 2.7% వృద్ధితో 381 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించడం జరిగిందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో సంస్థ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్ వి కె శ్రీనివాస్, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) జి .వెంకటేశ్వర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (మార్కెటింగ్) జే .ఆల్విన్ జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్) ఎం సురేష్ జనరల్ మేనేజర్ (సి పి పి) జె. సురేష్, జనరల్ మేనేజర్ (ఎన్విరాన్మెంట్ )జే వి ఎల్ గణపతి, జనరల్ మేనేజర్, ( మార్కెటింగ్) దేవేందర్, జనరల్ మేనేజర్ (పి పి) సాయిబాబా, జనరల్ మేనేజర్ (ఓసి మైన్స్) డివిఎస్ సూర్యనారాయణ రాజు, శజనరల్ మేనేజర్ (సిహెచ్ పి స్) సిహెచ్ నవీన్ కుమార్ ఇంకా కార్పొరేట్ నుంచి వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గుట్కా, రవాణా, గంజాయి, పేకాట ,అక్రమ ఇసుక, అక్రమ మార్గాల ద్వారా అధిక వడ్డీలపై నేర విచారణ మరింత సమర్థవంతంగా ఉండాలి

### పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అదేశాలు...

### నెలవారీ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ సింధు శర్మ....

కామారెడ్డి బ్యూరో ( వాయిస్ టుడే) నేర విచారణ మరింత సమర్థవంతంగా చేయడంతో పాటు ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా సమర్ధవంతంగా పని చేయాలని జిల్లా ఎస్పీ శ సింధు శర్మ సూచించారు. బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో డీఎస్పీ లు, సి.ఐలు ,ఎస్ .ఐ ల తో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.నేర స్వభావం కలిగిన వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేయాలన్నారు.నేర విచారణ మరింత సమర్ధవంతంగా చేయడంతో పాటు ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా సమర్ధవంతంగా పని చేయాలని జిల్లా ఎస్పీ శ సింధు శర్మ సూచించారు. బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో డీఎస్పీ లు, సి.ఐలు ,ఎస్ .ఐ ల తో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. యస్సి/యస్టి కేస్ లపై ప్రత్యేక దృష్టి



సారించాలని సూచించారు. పోక్సో యాక్ట్ కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా లో మిస్సింగ్ అయన మహిళలు, చిన్న పిల్లలు కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని ట్రేస్ చేయాలని అదేశించారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలు అయినా గుట్కా రవాణా, గంజాయి, పేకాట అక్రమ ఇసుక రవాణా వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, అక్రమ మార్గాల ద్వారా అధిక వడ్డీలు ద్వారా అమాయక ప్రజల నుండి డబ్బులు వాసులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నేర స్వభావం కలిగిన వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేయాలి జిల్లా లో రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ఏవిధమైన చర్యలను తీసుకోవడం వలన ప్రమాదాలు తగ్గుతాయో అధికారులతో చర్చించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని,బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాల పై నిఘా ఉంచాలని వారి పై కేస్ లు నమోదు చేయాలని అన్నారు. విధులలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన పోలీసు అధికారులు సిబ్బందిని గుర్తించి వారికి ఎస్పి అవార్డులు అందజేయడం జరిగింది వారిలో జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ అఫ్సర్, రవీందర్ సింగ్ ఆఫీస్ సూపరింటెండెంట్, శివ జూనియర్ అసిస్టెంట్, ప్రభాకర్ రెడ్డి ఏఎస్ఐ, శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్, పి. కరుణాకర్, ఏ. విశ్వనాథం, ఎం. రాజు పోలీస్ కానిస్టేబులు కామారెడ్డి టౌన్ పోలీసు స్టేషన్ , రాజు కానిస్టేబుల్ లింగంపేట్, సాయ గౌడ్ హెడ్ కానిస్టేబుల్, బుచ్చయ్య కానిస్టేబుల్ పిట్లం పోలీస్ స్టేషన్, గంగాధర్, అశోక్ కానిస్టేబుళ్లు బాన్సువాడ పోలీస్ స్టేషన్, రవికుమార్ హెడ్ కానిస్టేబుల్, సంజీవులు కానిస్టేబుల్ గాంధారి, జి సాయన్న హెడ్ కానిస్టేబుల్ మద్నూర్, మురళి హెడ్ కానిస్టేబుల్, రవీందర్ కానిస్టేబుల్ పెద్ద కొడంగల్ పోలీస్ స్టేషన్, సంజీవ్ కానిస్టేబుల్ దోమకొండ, గణేష్ ,కానిస్టేబుల్ బిక్నూర్, నర్సింలు కానిస్టేబుల్, మాచారెడ్డి, రాములు కానిస్టేబుల్ బీబీపేట్, విక్రమ్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ బిచ్కుంద పోలీస్ స్టేషన్ మరియు ఉస్మాన్ ఎస్సై, రాజేశ్వర్ ఏఎస్ఐ సిసిఎస్ సిబ్బంది అవార్డులతో పాటు అభినందించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి అడ్మిన్ కే. నరసింహారెడ్డి, డిఎస్పిలు డి. నాగేశ్వరరావు , శ్రీనివాస్, టి. సత్యనారాయణ, మధన్ లాల్ (డిసిఆర్బి), ఎస్బి ఇన్స్పెక్టర్ ఎం జార్జ్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ రవీంధర్ , సీఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్...బాబు ఇద్దరు బోడి మల్లన్నలు

### రాహుల్ తొలిసంతకం ప్రత్యేక హోదాపైనే

### మోడీ ఇచ్చిన ఒక్క హామీ నిలబెట్టుకోలేక పోయారు

### హక్కుల సాధనలో బాబు, జగన్ విఫలం

### రాష్ట్ర అభివృద్ధి 25 ఏళ్లు వెనక్కి పోవడానికి వీళ్ళే కారణం

### తిరుపతి ఎస్వీ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వైఎస్ షర్మిల

తిరుపతి: రేవు దాటెంత వరకే ఓడ మల్లన్న...తెప్ప దాటాక బోడి మల్లన్న అని, జగన్, బాబు ఇద్దరు బోడి మల్లన్నలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్‌కు పదేళ్ల పాటు ప్రత్యేక హోదా ఇస్తుందని, రాహుల్ గాంధీ తొలి సంతకం దీనిపైనే చేస్తారని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రకటించారు. తిరుపతి ఎస్వీ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె మాట్లాడారు.ప్రత్యేక హోదా కోసం పోరాడే వాళ్లు కావాలా? తాకట్టు పెట్టే వాళ్లా? రాష్ట్ర ప్రజలు తేల్చుకోవాలి. ప్రత్యేక హోదాపై కాంగ్రెస్ పార్టీ ఒక్కటే చిత్తశుద్ధితో ఉంది. అందుకే ఏపీలో ఆ పార్టీ కోమాలో ఉన్నా ప్రత్యేక హోదా కోసం చేరా. అది రాష్ట్ర ప్రజల హక్కు. తిరుపతిలో ఇదే మైదానంలో మోదీ అనేక హామీలు ఇచ్చారు. అద్భుతమైన రాజధాని కడతామన్నారు. రాష్ట్రాన్ని హార్డ్‌వేర్ హబ్ చేస్తామన్నారు. ప్రత్యేక హోదా ఇస్తాం.. పోలవరం కట్టిస్తామన్నారు. ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా



నిలబెట్టుకున్నారా? కేంద్రం పదేళ్లుగా మన రాష్ట్రాన్ని మోసం చేస్తూనే ఉంది. పక్కనున్న రాష్ట్రాలు అభివృద్ధిలో దూసుకెళు తున్నాయి. దక్షిణాదిలో మెట్రో రైలు లేని రాష్ట్రం మనదేనని వివరించారు.

హక్కుల సాధనలో బాబు, జగన్ విఫలం : తిరుపతిలో ఇదే మైదానం వేదికగా మోడీ హామీ ఇచ్చారు. 2014 ఎన్నికల ప్రచారంలో ఇక్కడే నిలబడి హామీ ఇచ్చారు. ఆ సభలో ఎన్నో మాటలు చెప్పారు. ఆంధ్ర ప్రజల అవేదన నాకు తెలుసన్నారు. మీ బాధ నాకు తెలుసు అని నమ్మించారు. అధికారం వచ్చిన వెంటనే 10 ఏళ్లు హోదా ఇస్తానన్నారు. ఆంధ్ర రూపు రూపు రేఖలు మారుస్తానన్నారు. న్యూఢిల్లీ చిన్నబోయే రాజధాని సహకారం, ఆంధ్రలో హార్డ్ వేర్ హబ్, ఇంధన యూనివర్సిటీ అని ఇచ్చిన ఒక్క హామీ నిలబెట్టుకోలేక పోయారని విమర్శించారు. ఢిల్లీలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రత్యేక హోదా మన హక్కు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏపి విభజన చట్టంలో పెట్టిందని, విభజన హామీలు మన హక్కు, హోదా , పోలవరం , కడప స్టీల్ , దుగ్గరాజ పట్నం పోర్ట్ , ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్యాకేజీ మన హక్కు అన్నారు. మన హక్కులు మనకు లభిస్తున్నాయా ? లేదా ? రాష్ట్ర ప్రజలు ఆలోచన చేయాలి. హక్కుల సాధనలో బాబు, జగన్ విఫలమయ్యారని విమర్శించారు.

ఊసరవెల్లిలా రంగులు మార్చారు : ఒక్క హక్కు మీద కూడా పోరాటం చేయలేదని, కనీసం నిలబడలేదు కూడానన్నారు. విభజన జరిగి 10 ఏళ్లు దాటింది. 10 ఏళ్లు దాటినా ఒక్క హామీ సాధించుకొలేదు. హోదా సాధనలో బాబు, జగన్ మాట మార్చారని, 15 ఏళ్లు హోదా కావాలని బాబు అడిగారని, తర్వాత హోదా అడిగితే జైల్లో పెట్టారన్నారు. ఊసరవెల్లిలా రంగులు మార్చారని, ఈయన రంగులు చూసి ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందన్నారు. జగన్ అన్న 25ఎంపీలు కావాలని అడిగారని, హోదా కోసం దీక్షలు చేశారని, ఎంపీలు రాజీనామా చేస్తే హోదా ఎందుకు రాదో చూద్దాం అన్నారన్నారు. కేంద్రంపై పంజా విప్పుదామని పులిలా గర్జించి అధికారం రాగానే పిల్లి అయ్యారని, బీజేపీ కి బానిస అయి మోడీకి వంగి వంగి దండాలు పెడుతున్నారని, కనీసం రాజధాని కూడా లేని రాష్ట్రం మనదని, మన రాజధాని ఏది అంటే ఏం చెప్తాం. ఒక ముఖ్యమంత్రి త్రీడీ గ్రాఫిక్స్ చూపించారన్నారు. ఒక ముఖ్యమంత్రి 3 రాజధానులు అన్నారని, 10 ఏళ్లలో ఏపికి ఏ రాజధాని లేదని, హోదా కోసం రాష్ట్రంలో యువత హత్మహత్యలు చేసుకుంటున్నారని, ఇదే గ్రౌండ్ లో ముని కోటి అనే యువకుడు పెట్రోల్ పోసుకొని చనిపోయారన్నారు. ఈ పాపం బీజేపీది, బాబుది, జగన్ ది. ఇప్పుడు ఎన్నికలు వచ్చాయి. మోసం చేసిన బీజేపీతో మళ్ళీ పొత్తులకు సిద్ధం అవుతున్నారు. రాష్ట్రాన్ని మోసం చేసిన బీజేపీతో పొత్తు పెట్టుకుంటున్న వీళ్ళు మనకు అవసరమా ?. ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం మోడీ దగ్గర తాకట్టు పెట్టారని, రెండు పార్టీలు మోడీకి ఊడిగం చేస్తున్నాయన్నారు.

# మంత్రి కొండా సురేఖకు అడుగడుగునా జన నీరాజనం

### మంత్రి పై పూలవర్షం కురిపించి అభిమానం చాటుకున్న ప్రజలు

### మంత్రితో చేయి కలిపేందుకు పోటీపడ్డ అభిమానులు

### అందరి యోగ క్షేమాలు తెలుసుకుంటూ ముందుకు సాగిన మంత్రి

### ఈ అపూర్వ ఘట్టానికి వేదికగా నిలిచిన వరంగల్ తూర్పు నియోజకవర్గం 19 వ డివిజన్ లోని భగత్ సింగ్ నగర్

### ప్రజల హర్షధ్వానాల మధ్య 200 యూనిట్ల ఉచిత్ విద్యుత్, రూ.500 కే గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రారంభించిన మంత్రి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ

వరంగల్ : దశాబ్ది బిఆర్ఎస్ పాలన తెలంగాణ రాష్ట్రాన్ని శతాబ్ది వెనక్కు నెట్టిందని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ అన్నారు. బిఆర్ఎస్ పాలనలో ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టుకుంటూ, ఇచ్చిన హామీలను ఒక్కోటిగా అమలు చేసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రస్థానాన్ని సాగిస్తున్నదని మంత్రి తెలిపారు. వరంగల్ తూర్పు నియోజక వర్గం 19 వ డివిజన్ లోని భగత్ సింగ్ నగర్ లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద ప్రశేశపెట్టిన 200 యూనిట్ల వరకు ఉచిత్ విద్యుత్, మహాలక్ష్మి పథకం కింద ప్రవేశపెట్టిన రూ.500 కే గ్యాస్ సిలిండర్ పథకాలను మంత్రిగారు ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాలను ప్రారంభిస్తున్న సందర్భంగా మంత్రి సురేఖ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరు గ్యారంటీల ద్వారా ప్రజా సంక్షేమానికి కృషి చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నేడు మరో రెండు పథకాలను ప్రారంభించుకున్నామని మంత్రి తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో అరిగోసను అనుభవించిన ప్రజలు తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తేనే తమ బతుకులు బాగుపడతాయని, ఇందిరమ్మ రాజ్యం వస్తుందనే ధీమాతో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి




వచ్చిన రెండో రోజే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, చేయూత పథకం కింద రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుతూ ప్రజా సంక్షేమం పట్ల చిత్తశుద్ధిని చాటుకున్నదని అన్నారు. తొమ్మిదిన్నరేళ్ళ కాలంలో బిఆర్ఎస్ పార్టీ సాధించలేనిది, రెండు నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ సాధించి చూపించడంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓర్వలేక మిగతా పథకాలు ఎప్పుడు అమలు చేస్తారంటూ ప్రజల్ని తప్పుదోవ పట్టించి, పబ్బం గడుపుకోవాలనే ప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు.

బిఆర్ఎస్ పార్టీ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి కోట్లు గడించి, నిరుపేదల జీవితాలను బుగ్గిపాలు చేసిందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే, అది బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసినట్లేనని, బిఆర్ఎస్ వాళ్ళు బిజెపి అమ్ముడుపోయారనే విషయాన్ని ప్రజలు గమనించాలని హెచ్చరించారు. మేడిగడ్డ ప్రాజెక్టు వ్యవహారంలో బిఆర్ఎస్ నాయకుల తీరు హాస్యాస్పదంగా ఉన్నదని, ప్రజలు వాళ్ళ వేషాలు గమనిస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లక్షల కోట్ల రూపాయల కుంభకోణం జరిగి ప్రజాధనం దుర్వినియోగం అయినా, ఒప్పుకోకుండా మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ ప్రజల దృష్టిలో ఇంకా చులకన అవుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయుకుడు కెటిఆర్ కు అధికారంలో ఉన్నప్పుడు కండ్లు నెత్తికెక్కి, ఇప్పుడే కండ్ల ముందు మేడిగడ్డ కూలిపోతున్నా తప్పుడు నివేదికలిస్తున్నారంటూ ఇంకా ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీ అమల్లో భాగంగా మిగతా గ్యారంటీలను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రి స్పష్టం చేశారు. సోనియా గాంధీ గారి సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అహరహం ప్రజా సంక్షేమానికై నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని, వారి జీవితాలను సుసంపన్నం చేసే దిశగా పథకాలను రూపొందించి, అమలు చేస్తున్నదని మంత్రి స్పష్టం చేశారు. రానున్న కాలంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో సంక్షేమం వర్ధిల్లి, ప్రజలు సుఖ శాంతులతో జీవిస్తారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. యువత భవిష్యత్తుకు కాంగ్రెస్ పార్టీ భరోసా నిస్తున్నదని మంత్రి స్పష్టం చేశారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని, ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కార్యాచరణకు సహకారం అందివ్వాలని మంత్రి కొండా సురేఖ ప్రజలకు పిలుపునిచ్చారు.